విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

మంగళవారం 11 మార్చి 2025 8 పేజీలు

పేదరిక నిర్మూలన కోసమే పి 4 : కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం పేదరికాన్ని పూర్తిగా పోగొట్టే లక్ష్యంతో చేపట్టిన కార్యక్రమము(జీరో పావర్టి)ను ప్రభుత్వ, దాతల ప్రజల భాగస్వామ్యం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పి4 కార్యక్రమాన్ని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా సచివాలయంలోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపు మందిరము

2

జనావాసాల మధ్య మద్యం షాపు

వద్దే.. వద్దు.!

- సాయినగర్ కాలనీ వాసుల గగ్గోలు
- తక్షణమే తరలించాలంటూ డిమాండ్
- అధికారులు స్పందించకుంటే ఉద్యమం ఉధృతం చేస్తాం
- సీపీఐ నాయకుల హెచ్చరిక

విశాలాంధ్ర - తిరుపతి కార్పొరేషన్: అధికంగా నివాసాలుంటున్న ప్రాంతమది. అక్కడే ఆసుపత్రి, పాఠశాల, బ్యాంకులు, మహిళల హాస్టళ్లు ఉన్నాయి. నిత్యం విద్యార్థులు, ప్రజలు, మహిళలు తిరుగుతుంటారు. నిత్యం రద్దీగా ఉండే నగరంలోని బైరాగిపట్టెడ (సాయినగర్ పంచాయతీ) ఏరియాలో అధికారులు వైన్ షాపునకు అనుమతులు ఇచ్చేశారు. దీంతో అక్కడ 'ఫ్రెండ్లీ వైన్ షాప్' పేరిట దుకాణం ఏర్పాటైంది. జనవాసాల మధ్య వైన్ షాపు ఉండడంతో మందుబాబుల చేష్టల వల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కాలనీ వాసులు విషయాన్ని సీపీఐ నేతల దృష్టికి తీసుకొచ్చారు. వారం రోజులుగా అక్కడి నుంచి దుకాణాన్ని తొలగించాలని వివిధ ప్రజా సంఘాల నేతలు ఆందోళన, నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. నగరంలోని బైరాగిపట్టెడ సర్కిల్ అత్యంత రద్దీగా ఉండే ప్రాంతం. సర్కిల్‌కి సమీపంలో సాయినగర్ పంచాయతీ పరిధిలో బ్యాంకులు, ఆసుపత్రులకు నెలవైయ్యాయి. అలాంటి చోట అధికారులు వైన్‌షాప్‌నకు అనుమతలిచ్చారు. 'ఫ్రెండ్లీ వైన్‌షాప్' పేరిట అక్కడి నిర్వాహకులు దుకా ణాన్ని తెరిచారు. అప్పటి నుంచి ఆ ప్రాంతంలో మందుబాబుల ఎక్కువై య్యా రు. వారి చేష్టలకు అటుగా వెళుతున్న ప్రజలు, స్థానికులు, పాఠశాల విద్యా ర్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దుకాణదారులు చెప్పినా ఫలితం లేకపోవడంతో స్థానికులు విషయాన్ని సీపీఎం నేతల దృష్టికి తీసుకొచ్చారు. దుకాణాన్ని జనవాసాల నుంచి మరోచోట ఏర్పాటుచేయాలని నిర్వాహకులను నేతలు హెచ్చరించినా ఫలితం లేకపోయింది.దీంతో దశల వారీపోరుకు సిద్ధమైయ్యారు. గత వారం రోజులుగా సీపీఐ అనుబంధ సంఘాల నేతలు,స్థానికులతోకలసి వైన్‌షాప్ వద్ద నిరసన కార్యక్రమాలను చేపడు తున్నారు.

వైన్ షాప్ నిర్వహణ ఆపాలంటున్న మహిళలు..: సాయినగర్ ఫ్రెండ్లీ వైన్ షాప్ పక్కనే సూపర్ స్పెషాలిటీ ఆసుప్రతి ఉంది. ఇంకొంత సమీపంలోనే ఇండియన్ బ్యాంకు ఉంది. ఆ బ్యాంకు వద్ద నిత్యం డ్వాక్రా మహిళలు వస్తూపోతూ ఉంటారు. దుకాణానికి ఎదురుగా

ఉన్న వీధిలో వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లు ఉన్నాయి. అదే దారిలో నాలుగు పాఠశాలలు ఉండడంతో పాఠశాల విద్యార్థులు వస్తూ వెళుతుంటారు. వైన్ షాప్‌నకు ఆనుకొని నివాస సముదాయాలు ఉన్నాయి. అంత రద్దీగా ఉంటున్న ప్రాంతంలో అధికారులు దుకాణానికి అనుమతులు ఇవ్వడంపై మహిళలు తీవ్ర ఆగ్రహావేశాన్ని వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే అక్కడి నుంచి వైన్ షాప్ ను తరలించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామంటూ హెచ్చరిస్తున్నారు. నివాస ప్రాంతాల్లో మద్యం దుకాణాలకు ఎలా అనుమతులిస్తారంటూ అధికారులపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా స్పందిచకుంటే పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని సాయి నగర్ వాసులు మండిపడుతున్నారు.

అనుమతులు లేకున్నా.. షాప్ వెనుకల సిట్టింగ్..:
దుకాణాల వద్ద మందుబాబులకు సిట్టింగ్ కు ప్రభుత్వం అనుమతించలేదు. అయినప్పటికీ నిర్వహణ దారులు ఇష్టారీతిన దుకాణం వెనుకల సిట్టింగ్ ఏర్పాటు చేసి మందుబాబులకు ఏర్పాట్లు చేశారు. అక్కడే తాగి రోడ్డుపై వెళుతున్న ప్రజలకు మందుబాబులు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. మహిళలు, పాఠశాల విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారు. బ్యాంకులకు వస్తున్న ప్రజలు, ఆసుప్రతికి వస్తున్న రోగులు మందు బాబుల చేష్టలకు తీవ్ర అసహనానికి లోనవుతున్నారు.

స్థానిక ఎమ్మెల్యేపై ఆగ్రహం:
సాయి నగర్ నివాస ప్రాంతంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయడంపై స్థానికులు గగ్గోలుపెడుతున్నారు. వారం రోజులుగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నా.. స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని స్పందిచక పోవడంపై సాయినగర్ వాసులు మండిపడుతు న్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా మరో ప్రాంతానికి దుకాణాన్ని తరలించే చర్యలు తీసుకోకుండా మిన్నకుండిపోవడం దుకాణ నిర్వహణ దారులకు ఎమ్మెల్యే వత్తాసు పలకడమే అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత వైసీపీ మద్యం పాలసీపై విమర్శించి అధికారాన్ని చేపట్టిన కూటమి నేతలు అధికారం రాగానే ప్రజల ఇబ్బందులను గాలికొదిలేయం సరికాదని, ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించకుంటేభవిష్యత్‌లోతగినరీతిలోసమాధానంచెప్పాల్సివస్తుందనిదుమ్మెత్తిపోస్తున్నారు.

తక్షణమే అధికారులు స్పందించాలి,ఎం.రామకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి

నివాస ప్రాంతాల్లో మద్యం దుకాణాలకు అనుమతులివ్వడం సిగ్గు సిగ్గు. అధికారులు పున:పరిశీలించి దుకాణాన్ని మరో చోటుకి తరలించాలి. విద్యా ర్థులు, మహిళలు, స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా అధికారు లుస్పందించి చర్యలు తీసుకోకుంటే ఆందోళన మరింత ఉధృతం చేస్తాం.

వెయ్యి మంది మహిళలతో ధర్నా చేస్తాం, నదియ, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి :
అధికారులు తక్షణమే స్పందించి మద్యం దుకాణాన్ని సాయినగర్ ప్రాంతం నుంచి మరో చోటుకి తరలించాలి. స్థానికులతో పాటు, మహిళలు, పాఠశాల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు.నివాసప్రాంతాల్లో మద్యం షాపు నకు అనుమతులు ఎలా ఇస్తారు? ఇప్పటికై స్పందించి తగు చర్యలు తీసుకోకుంటే త్వరలో వెయ్యి మంది మహిళలతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపడతాం.

ప్రజలు ఇబ్బంది పడుతున్నా పట్టించుకోరా, ఉదయ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు : జనావాసాల మధ్యనున్న ఫ్రెండ్లీ వైన్ షాప్ వల్ల స్థానికులు, విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. మందుబాబుల చేష్టలకు విస్తుపోతున్నారు. పట్టించుకోవాల్సిన అధికారులు స్పందించకపోవడం దారుణం. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి దుకాణాన్ని ప్రజలకు ఇబ్బంది లేని ప్రాంతానికి తరలించాలి.

ఓటేరు చెరువును పరిరక్షిస్తూ అక్రమంగా చెరువులో నింపిన

ఎర్రమట్టిని తీసివేయాలి

- తిరుపతి జిల్లా కలెక్టర్‌కు అఖిలపక్షం వినతి

2లో

ఏనుగుల దాడులను నియంత్రించండి

విశాలాంధ్ర - చిత్తూరు: ఏనుగుల దాడులను నియంత్రించి ఆదుకోవాలని బంగారుపాలెం మండలానికి చెందిన పలువురు రైతులు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగారుపాలెం మండలం పరిధిలోని రాగి మాను పెంట, కేఎం కండ్రిగ, వెలుతురు చేను కీరమంద బండ్ల దొడ్డి, మొగిలి వారి పల్లి తదితర అటవీ సరిహద్దు ప్రాంతాల్లో తరచు ఏనుగుల దాడులు పరంపర కొనసాగు తుందని, ద్వారా పంటలకు తీవ్రంగా నష్టం వాటిలోతుందని,

2

మోడల్ స్కూల్‌గా రంగంపేట హైస్కూల్ : కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ :
స్వర్ణనారావారిపల్లి అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రంగంపేట -2 (6 నుండి 10 వ తరగతి) జిల్లా పరిషత్ హైస్కూల్ ను స్టేట్ అఫ్ ఆర్ట్ మోడల్ స్కూల్ గా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. సోమవారం తిరుపతి కలెక్టర్ చాంబర్ నందు రంగంపేట-2 జిల్లా పరిషత్ హైస్కూల్ అభివృద్ధిపై

2

ఎర్రమట్టిని తీసివేయాలి

విశాలాంధ్ర -తిరుపతి: తిరుపతి రూరల్ మండలం కోటేరు చెరువును పరిరక్షిస్తూ భూకబ్జా దారులు అక్రమంగా తోలిన ఎర్రమట్టిని తక్షణమే ఎత్తాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, రిపబ్లిక్ డే పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు పి అంజయ్య సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు జయచంద్రా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ వెంకటేశ్వర్‌కి అఖిలపక్ష నాయకులు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బ్రిటిష్ కాలం నుండి ఉన్న ఓటేరు చెరువును శ్రీకాళహస్తికి చెందిన కొంతమంది భూకబ్జాదారులు కబ్జా చేస్తున్నారని ఈ కబ్జా కోర్లను తక్షణమే నిలువరించాలని రెవెన్యూ అధికారులు పెట్టిన బోర్డును కూడా చింపేసిన రౌడీలను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. చెరువు తిరుపతికి ఎంతో ప్రయోజనకరమైందని అలాంటి చెరువును అక్రమంగా రాత్రికి రాత్రే ఎర్రగుల్లతో చెరువు మాయం చేయాలని చూస్తున్న వారెవరో రెవెన్యూ అధికారులకు పోలీసులకు తెలుసని అయినా వారిని ఏమాత్రం పిలిపించడం గాని వారి పైన కేసులు పెట్టడం గాని చేయకుండా వారిని వదిలేయడం అంటే రెవెన్యూ అధికారులు భూకబ్జాదారుల నుంచి ఎంత పెద్ద మొత్తంలో లంచాలు తీసుకుంటున్నారు. బయటపెట్టాలని వారి డిమాండ్ చేశారు ప్రభుత్వం ఆ చెరువులు వదిలేసిన తిరుపతిలో ఉన్న వామపక్ష పార్టీలు ఇతర ప్రజాస్వామ్య వారి పార్టీలు చూస్తూ ఊరుకోమని తప్పనిసరి పరిస్థితులలో భూకబ్జాదారులకు ఆ భూమిని అప్పగిస్తే ఖచ్చితంగా పేదలను సమీకరించి ఆ చెరువులో ఎర్రజెండాలు పోతే ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు పంచడం జరుగుతుందని వారి హెచ్చరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకటేశ్వర్లు స్పందిస్తూ తప్పకుండా చెరువులో కాపాడుతా మని పదేపదే ఉద్యమాలు చేయడం ఎందుకని వారు అఖిలపక్ష నాయకులను కోరారు. ఈ వినతి పత్రం వచ్చిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య నగర కార్యదర్శి జె విశ్వనాథ్ ఓటేరు చెరువు పరిరక్షణ కమిటీ వేదిక కన్వీనర్ కే పద్మనాభరెడ్డి రైతు సంఘం నాయకులు యం.గోపాల్ రెడ్డి మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి బి నదియా రత్తమ్మ విజయ తదితరులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలన కోసమే పి 4

(మొదటి పేజీ తరువాయి) నందు పి4 పోస్టర్లను జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి తో కలసి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్ణాంధ్ర ప్రదేశ్-లో భాగంగా రాష్ట్రంలోని అత్యంత వెనుకబడ్డ 20 కుటుంబాలకు సహాయం చేయడానికి, ప్రోత్సహించడానికి, ప్రగతి వైపు నడిపించేందుకు వెనుకబడిన కుటుంబాలను ప్రత్యక్షంగా దత్తత తీసుకుని వారికి మార్గదర్శకం, ఆర్థిక సహాయం, ఉద్యోగ అవకాశాలను కల్పించే మార్గాలను ఏర్పాటు చేసి వారిని పేదరికం నుండి బయటకు తీసుకురావడానికి కృషి చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యము కావాలని ఆహ్వానిస్తూ ప్రజల సూచనలను వెబ్ సైట్ పోస్టర్లలో కనబరిచిన ఓఆర్ కోడ్‌స్కాన్‌ద్వారా వారి అభిప్రాయములను తెలపవచ్చని అన్నారు. మీ సలహాలను ప్రశంసిస్తు ప్రశంశా పత్రమును ఆన్ లైన్ ద్వారా అందించబడుతుందని, ప్రజలు తమ విలువైన అభిప్రాయాలను మార్చి 9వ తేది నుండి 25వ తేదీ లోగా లింక్ పి 4 ద్వారా ఓ ఆర్ కోడ్ స్కానింగ్ చేసి తెలువవ చ్చునన్నారు. ఈ గోడ పత్రికల ఆవిష్కరణ కార్యక్రమములో ట్రైనీ కలెక్టర్ హిమవం శీ,డి. ఆర్ .ఒ.కె.మోహన్ కుమార్,సిపిఒసాంబశివారెడ్డి లతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు.

ఏనుగుల దాడులను నియంత్రించండి

(మొదటి పేజీ తరువాయి) అలాగే ఏనుగు దడుల్లో పలువురు మృతిచెందగా, అనేక పశువులు సైతం మరణించాయని, పంట పొలాల వద్ద మోటర్లు పైప్ లైన్ తదితర వస్తువుల సైతం ఏనుగులు ధ్వంసం చేస్తున్నట్లు తెలిపారు. అయితే వంద రూపాయలు పంట నష్టం జరిగితే ప్రభుత్వం కేవలం ఐదు రూపాయలు మాత్రమే ఇస్తున్నదని, అలాగే ఎవరైనా మృతి చెందితే వారికి నష్ట పరిహారం కూడా సక్రమంగా అందరం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోజు దినదిన గండంగా మారిందని, రాత్రి వేళల్లో ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తాయన్న ఆందోళన నెలకొందని తెలిపారు. ఈ గ్రామాల సరిహద్దులో ఏనుగులు సంచరిస్తునడంతో దిన దిన గండంగా మారిందని వాపోయారు , వెంటనే అధికారులు చర్యలు చేపట్టే ఏనుగు దాడులను నివారించడానికి యుద్ధ యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కలెక్టర్ కు విన్నవించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ వెంటనే తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

మోడల్ స్కూల్‌గా రంగంపేట హైస్కూల్

(మొదటి పేజీ తరువాయి) జిల్లా విద్యా శాఖాదికారి కె.వి.ఎన్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారిని సుశీల దేవి, శ్రీ సిటీ ప్రతి నిధులలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనా దిశగా తమ స్వగ్రామమైన స్వర్ణ నారావారి పల్లె అభివృద్ధిలో భాగంగా చంద్రగిరి మండలం రంగంపేట -2 గ్రామంలోని పాఠశాలను స్టేట్ ఆఫ్ ఆర్ట్ మోడల్ స్కూల్ గా అభివృద్ధి చేసేలా సంబందిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ఈ పాటశాలలో హై లెవెల్ స్ట్రక్చర్ తో అన్ని హంగులతో కూడిన వంటగది, డైనింగ్ హాల్, మరుగుదొడ్లు, త్రాగునీరు, కంప్యూటర్ ల్యాబ్, ఐఎఫ్ పి ప్యానెల్స్, అడ్వాన్స్ స్మార్ట్ క్లాస్ రూమ్స్, స్పోర్ట్స్ కిట్స్, ప్లే గ్రౌండ్, పాత్ వే, సైన్సు ల్యాబ్ తదితర మౌలిక వసతులను అత్యాధునిక పద్ధతిలో ఏర్పాటు చేయాలని తెలిపారు. రంగంపేట -2 పాఠశాల అభివృద్ధికి శ్రీ సిటీ వారి సౌజన్యంతో అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. సంబంధిత అధికారులు వచ్చే అకడిమిక్ కు పనులు పూర్తి అయ్యేలా చూడాలని తెలిపారు. పాఠశాలలో చదువుతో పాటు స్కిల్ డెవలప్మెంట్ లో భాగంగా కో-కరికులం ఆక్టివిటీస్ లో పిల్లలకు ప్రత్యేక నైపుణ్యం కల్పించి ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో బాలాజీ, రంగంపేట -2 ఎంఈఒలు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కార్యకర్తల

న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

మహాధర్నాని జయప్రదం చేయాలి

- ఏఐటీయుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య

విశాలాంధ్ర - పుత్తూరు: నగరి ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి కార్యకర్తలను విజయవాడ ధర్నా కార్యక్రమానికి వెళ్లకుండా అరెస్టులు చేయడానికి నిరసిస్తూ నగరి అంగన్వాడీ ప్రాజెక్ట్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ అనుబంధం) నాయకులు నగిరి ఆర్టీవో కార్యాలయం దగ్గర నిరసన, వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం వచ్చిన పది నెలలు పూర్తికా వస్తుంది ఎన్నికల సందర్భంగా అంగనవాడి ఆశా కార్యకర్తలకు జీతాలు పెంచుతామని హామీ ఇచ్చి ఇంతవరకు పెంచకపోవడాని నిరసిస్తూ శాంతియుతంగా తమ యొక్క ఆవేదనను ప్రభుత్వానికి తెలియపరచడానికి చలో విజయవాడకు (ఏఐటియుసి సిఐటి యు ఐఎఫ్టియు) మూడు సంఘాలు పిలుపు ఇవ్వడం జరిగింది. సమస్యలు పరిష్కరించక పోగా అంగన్వాడీ కార్యకర్తలను బలవంతంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అరెస్టు చేస్తే భయపడి పోరాటాలు మాను కోరు, భవిష్యత్తులో ఇంకా రెండింతలో ఉత్సాహంతో పోరాటాలు చేస్తామని అన్నారు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం అంగన్వాడీ కార్యక ర్తలకు జీతాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించి మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలుగా గుర్తించి పని భారాన్ని తగ్గించి ప్రభుత్వం ఇచ్చే ప్రతి హామీకి జీవోలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి కార్యకర్తలు పెద్ద ఎత్తున పోరాటం చేస్తారు .అంగన్వాడి కార్యకర్తల సమస్యలను ప్రభుత్వ దృష్టి తీసుకువచ్చే దానికి చలో విజయవాడ కార్యక్రమానికి మహిళలు బయలుదేరి ట్రైన్ బస్సు వెళితే ఎక్కడికక్కడ మహిళా కార్మికులని అరెస్టులు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అధికారం ఉందని పోలీస్ యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకొని ఉద్యమాన్ని నీరు కార్చాలని చూస్తే మహిళా కార్మికుల కూటమి ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా రెండింతలు ఉత్సాహంతో పెద్ద ఎత్తున పోరాటం చేస్తారన్నారు. ప్రభుత్వం ఎప్పటికైనా పట్టుదలకు పట్టుద పోకుండా ఇప్పటికే విజయవాడలో మూడు యూనియన్ల రాష్ట్ర నాయకులు ఉన్నారు వారితో చర్చలు జరిపి అంగ న్ వాడిలా న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. అంతర నగిరి ఆర్డీవో కార్యాలయం నందు ఏవో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగ న్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాగిరి ప్రాజెక్టు అధ్యక్షరాలు బుజ్జమ్మ కోశాధికారి శాంతి ధనలక్ష్మి ఆర్డీ లక్ష్మి దేవిక నీరాజా శకుంతల గీత చంద్ర కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు 25,769 మంది హాజరు

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: జిల్లాలో జరుగుతున్న ఇంటర్మీడియట్ రెండవ సంవత్సర పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా జరిగాయని, సోమవారం జరిగిన పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 25,769 మంది విద్యార్థులు హాజరయ్యారని ఆర్ఐఓ జీ.వి.ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా 86 జనరల్, 14 వొకేషనల్ కేంద్రాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మ్యాథమాటిక్స్ పేపర్ -IIబి, జువాలాజీ పేపర్ -II, హిస్టరీ పేపర్ -II, ఒకేషనల్ పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షకు జనరల్ 25,107 మంది, ఒకేషనల్లో 1,037 మంది మొత్తం 26,144 మంది విద్యార్థులు హాజరవ్వాల్సి ఉండగా జనరల్లో 341 , ఒకేషనల్లో 34 మంది, మొత్తం 375 మంది పరీక్షకు గైర్హాజరయ్యారని తెలిపారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాల వద్ద అన్ని సౌకర్యం కల్పించామని ఆర్ఐఓ ఆ ప్రకటనలో తెలిపారు.

డాలర్స్ ట్రస్టు ద్వారా విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : డాలర్స్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 10వ తరగతి విద్యార్థులకు, వార్షిక పరక్షలకు అవసరమైన స్టేషనరీని ఉచితంగా అందచేస్తున్నట్లు ఆ ట్రస్ట్ చైర్మన్ డా.సి.దివాకర్ రెడ్డి తెలిపారు. మార్చి 17 నుంచి 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచడంతో పాటుగా వారిని మరింత ప్రోత్సహించడం కోసం స్టేషనరీ అందజేస్తునట్లు ఆయన తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గం, తిరుపతి రూరల్ మండలం, తిరుచానూరు, పెరుమాళ్ళపల్లి పంచాయతీలలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు డాలర్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రైటింగ్ ప్యాడ్లు, బుక్ లు, పెన్నులు, పెన్సిల్లు, అరేజర్లు, షార్ప్ నర్లు ఉచితంగా అందచేశారు. ఈ సందర్భంగా డాలర్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డా.సి.దివాకర్ రెడ్డి మాట్లాడుతూ నేటి విద్యార్థులే, రేపటి ఉత్తమ పౌరులని, భవిష్యత్తు నిర్ణేతలని గుర్తు చేశారు. వారి భవిషత్తును నిర్దేశించేవి పరీక్షలేనని, ఒత్తిడికి గురికాకుండా, ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు వ్రాసి, ఉత్తమ ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు. గతకొద్దీ సంవత్సరాలుగా సామాజిక కార్యక్రమాలను చేపడుతున్న డాలర్స్ ట్రస్ట్ విద్యార్థులను ప్రోత్సహించి 100% ఉత్తీర్ణత సాదించడం కోసం ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమల్లో టీడీపీ మండల నాయకులు ఈశ్వర్ రెడ్డి, మధుశేఖర్, కత్తి సుధ, కిశోర్ రెడ్డి, హరిరాం రెడ్డి, మునిరత్నం రెడ్డి, వాసు, చెంగయ్య, బిరుదాల భాస్కర్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి తదతరులు విద్యార్థులకు స్టేషనరీ అందజేశారు. అనంతరం విద్యార్థులకు శుభాకంక్షలు తెలియచేశారు.

బలహీన వర్గాలకు

మూడు ఎమ్మెల్సీ స్థానాలను ప్రకటించడం హర్షనీయం

- బీసీల అభివృద్ధికి టిడిపి కట్టుబడి ఉంది

- బీసీల బాంధవుడు చంద్రబాబే

- చిత్తూరు జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు షణ్ముగ రెడ్డి

విశాలాంధ్ర - పుత్తూరు: రాష్ట్రంలో ఎమ్మెల్సీల స్థానాల కేటాయింపులో బడుగు బలహీన వర్గాలకు అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చిందని జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి అన్నారు.శుక్రవారం పుత్తూరు టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో బీసీలపై దాడులు హత్యలు అక్రమ కేసులు వేధింపులు జరిగాయని కూటమి ప్రభుత్వం అధికా రంలో వచ్చాక బీసీల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తుందన్నారు. తెలుగుదే శం పార్టీ ఆవిర్భావం నుంచి బీసీల పార్టీగా గుర్తింపుతో పాటు బీసీల అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు . తాజాగా మూడు ఎమ్మెల్సీ స్థానాలను బడుగు బలహీన వర్గాలకు చెందిన బీద రవిచంద్ర, బీటీ నాయుడుకు దళిత బిడ్డ కావలి గ్రీష్మకు కేటాయించటమే టీడీపీ చిత్తశుద్దికి నిదర్శనంమని పేర్కొన్నారు బడుగు బలహీన వర్గాలను అభివృద్ధి పథంలో నడిపించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషిచేస్తున్నారని తెలియజేసారు. అలాగే రాష్ట్రంలోని మద్యం షాపుల్లో బీసీలకు 10 శాతం షాపులను కేటాయించారు. బీసీలకు గౌరవప్రదమైన జీవనం అందించడమే లక్ష్యంగా బీసీ రక్షణ చట్టాన్ని ప్రవేశపెట్టారు.జగన్ రెడ్డి హయాంలో రద్దు చేసిన ఆదరణ లాంటి పథకాలు కూటమి ప్రభుత్వంలో మళ్లీ అందుబాటులోకి వచ్చాయి 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.1000 కోట్లు కేటాయించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బీసీల సంక్షేమానికి 2024-25 ఆర్థిక సంవత్సర బడ్జెట్లో రూ.39,007 కోట్లు, 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో రూ.47,000 కోట్లు నిధులను ప్రభుత్వం కేటాయించింది టీడీపీ పాలనలో బీసీ కార్పొరేషన్లు, ఉపాధి అవకాశాలు, విద్య, ఉద్యోగుల్లో రిజర్వేషన్లు కల్పించి బీసీల ఎదుగుదలకు రెడ్ కార్పెట్ వేసిందని షణ్ముగం రెడ్డి తెలియజేసారు. గత వైసీపీ ప్రభుత్వంలో బలహీన వర్గాలను ఆర్థికంగా రాజకీయంగా దెబ్బతీసే విధంగా వ్యవహరించిందని, బలహీన వర్గాలకు అందాల్సిన ప్రభుత్వం రాయి తులు అంద కుండా చేసిందని షణ్ముగం రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్‌కార్యదర్శి లక్ష్మీపతి, ఒంగోలు జిల్లా బీసీల అధ్యక్షులు బ్రహ్మయ్య , మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే అయమ్మలకి (స్వీపర్స్)పెండింగ్ జీతాలు ఇవ్వాలి

స్కూల్ ఆయమ్మలపైన రాజకీయ వేధింపులు మానుకోవాలి: ఏఐటీయుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ్

విశాలాంధ్ర - పుత్తూరు: నగరి చిత్తూరు జిల్లా స్కూల్ ఆయమ్మల సమస్యల పైన అయూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఆశ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య అయమ్మల జిల్లా కార్యదర్శి జయకుమారి మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న జీతాలు వెంటనే ఇప్పించాలని, 2018 నుంచి 2021 వరకు సుమారు 36 నెలలు జీతాలు, ఉమ్మడి జిల్లాలో 350 మందికి పూర్తిగా డబ్బులు ఇవ్వ లేదు. మిగతావారికి 18 నెలలు జీతాలు మాత్రమే ఇచ్చారు.వారికి 14 నెలలు పెండింగ్లో ఉన్నాయి. ఇప్పటికీ పెండింగ్లో ఉన్న జీతాలు వెంటనే ఇప్పించాలని కలెక్టర్లని కోరడం జరిగింది. ప్రభుత్వం మారిన ప్రతిసారి కార్మికులను పని నుంచి తొలగించారు. తొలగించిన వారిని పనిలో పెట్టుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మీ సమస్యల పైన విద్యాశాఖ అధికారులతో చర్చలు జరిపి పరిష్కరిస్తామని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజు, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి దాసరి చంద్ర , వర్కింగ్ ప్రెసిడెంట్ రమాదేవి, అయ్యమ్మల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆశ, జయ కుమారి, రాధా, కోకిల, లతా, తులసి, అయాలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డికి కృతజ్ఞతలు

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్న పలమనేర్ నియోజకవర్గ శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి గారికి బైరెడ్డిపల్లి మండల టిడిపి అధ్యక్షులు బి.కిషోర్ గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నికల హామీల లో భాగమైన కైగల్ నీటి ప్రాజెక్టు ఏర్పాటు, మండల కేంద్రంలో జామియా మసీదు , షాదీ మహల్ నిర్మాణం గురించి శాసనసభలో ప్రస్తావించడమే కాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుని కలిసి విన్నవించుకోవడంలో ఆయన నియోజకవర్గ అభివృద్ధిపై చూపుతున్న శ్రద్ధ,చిత్తశుద్ధి అర్థం చేసుకోవచ్చని కిషోర్ గౌడ్ ఈ సందర్భంగా తెలియజేశారు శాసనసభలో నియోజకవర్గ అభివృద్ధి గురించి మాట్లాడిన తర్వాత ముఖ్యమంత్రికి లిఖితపూర్వకంగా చేయవలసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రస్తావించినట్లు ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

చంద్రబాబుతోనే మహిళాసాధికారత

విశాలాంధ్ర - చిల్లకూరు: ప్రియతమ ముఖ్యమంత్రి, పరిపాలన దక్షుడు, ఆంధ్రప్రదేశ్ నవ్యాంధ్ర రాజధాని అమరావతి రూపశిల్పి నారా చంద్రబాబు నాయుడు వల్లనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళా సాధికారత సాధించడం జరుగుతుందని తెలుగు మహిళ రాష్ట్రకార్యదర్శి గుండాల లీలావతి సోమవారం ప్రకటించారు. మహిళా సంక్షే మం మరియు సాధికారత భద్రత కోసం వివిధ సంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకొని పలు పథకాలను, కార్యక్రమాలను ప్రారభించడం శుభపరిణామం అని లీలావతి తెలిపారు.

హాస్టల్ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర - చౌడేపల్లి: మండలంలోనిస్థానిక వసతి గృహం నందు హాస్టల్ వార్డెన్ బి.సురేష్ ఆద్వర్యంలో యల్లంపల్లి చెందిన రిటైర్డ్ యస్.ఐ. రేగంటి.నరసింహూలు 20వ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు దాదాపు 80 మంది విధ్యార్థులుకు పరీక్ష సామాగ్రిని రమా బాయ్ వివాహ సంఘం తరపున అందజేశారు. ఈ సందర్భంగా దాతలు రేగంటి దేవానంద్ మాట్లాడుతూ ఉన్నత విలువలు, లక్ష్యంతో విద్యార్థులు చదువుకోవాలని, పేద పిల్లలు చదువులా సహాయార్థం రమా బాయ్ వివాహ వేదిక ను ఏర్పాటు చేయడం జరిగింది, పేద పిల్లలు చదువులా సహాయార్థం సంఘం సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు...మా నాన్న గుర్తు గా ప్రతి సంవత్సరం ఇరవై సంవత్సరాలుగా తండ్రి జ్ఞాపకార్థంగా ఇలాంటి సహయ కార్యక్రమంలు నిర్వహిస్తున్నాం అని తెలిపారు, భవిష్యత్తు లో చదువులా సహాయార్థం తప్పనిసరిగా సహయ సహకారంలు అందిస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేగంటి.యర్రమ్మ, జ్యోతి,తేజ్ కార్తీక్,యోగ్ నిఖిల్, దీక్షీత్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల నిరసన

విశాలాంధ్ర -చిత్తూరు: తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం విజయవాడ వెళుతున్నఅంగన్వాడీలను అరెస్ట్ చేయడం, నిర్బంధించడం వంటి సంఘటనలను నిరసిస్తూ సోమవారం చిత్తూరు అర్బన్ తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఏఐటియు సి , సిఐటియు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లా డుతూ తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం విజయవాడకు వెళుతున్న అంగన్వాడి కార్యక ర్తలను నిర్బంధించడం అరెస్ట్ చేయడం శోచనీయమన్నారు. వెంటనే ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి నేతలు నాగరాజ, కోదండయ్య,సిఐటియునేతలు సురేంద్ర, సుజిని తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో నూనె గింజల సాగుకు ప్రణాళికను సిద్ధం చేయండి: జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లాలో విస్తీర్ణం, ఉత్పత్తి దిగుబడి లక్ష్యాల ఆధారంగా నూనె గింజల సాగుకు ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరము నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా ఆయిల్ సీడ్ మెషీన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నూనెగింజల సాగుకు అవసరమైన ప్రణాళికలను రూపొందించడంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా మండలాల వారీగా క్షేత్ర స్థాయిలో ఎఫ్ పి ఒ లు భాగస్వామ్యంతో వాస్తవ పరిస్థితులను తెలుసుకునేందుకు రైతుల ఆసక్తి ప్రభుత్వం ద్వారా వారికి అందించే సహాయ సహకారాలు సంబంధిత విషయాలపై అవగాహన పెంచి సమగ్ర నివేదికను తయారు చేయాలన్నారు. నూనె గింజల సాగుకు అవసరమైన విత్తనాల పంపిణీ,రైతులకు శిక్షణ, క్లస్టర్ ఫ్రంట్లైన్ ప్రదర్శనల పర్యవేక్షణ, పంట బీమా, సూక్ష్మ నీటిపారుదల వ్యవసాయ ఋణం సంబంధిత అంశాలపై చర్చించాలన్నారు. జిల్లాలో ప్రస్తుతం నూనెగింజల పంటలో భాగంగా మొదటి స్థానంలో వేరుశెనగ ఉండగా, తరువాత పొద్దు తిరుగుడు గింజల సాగు, ఆయిల్ సీడ్ కలవని వ్యవసాయ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ, వ్యవసాయ శాఖ ఎ డి సావిత్రి, నాబార్డ్ డి డి ఏం సునీల్, డి టి ఒ రామచంద్ర, శాస్త్రవేత్త సంధ్య, ఎ డి హెచ్ కోటేశ్వర రావ్, ఎ డి ఎ విజయశంకర్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

యువత పోరు విజయవంతం చేద్దాం

వైసీపీ మండల కన్వీనర్ మణి నాయుడు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: ఈనెల 12వ తేదీన కలెక్టర్ కార్యాలయం ఎదుట యువత పోరు కార్యక్రమం విజయవంతం చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ మణి నాయుడు సోమవారం కార్యకర్తల సమక్షంలో గోడ పత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు కూటమి ప్రభుత్వం యువతుకు చేస్తున్న అన్యాయంపై ఈ నేల 12 తేదిన జిల్లా కేంద్రాల్లోని కలెక్టరేట్ ముట్టరించడానికి గ్రామీణ స్థాయి నుంచి యువత సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ముని కృష్ణారెడ్డి ,గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ గురవయ్య, దేవత సంజీవయ్య, జయచంద్ర నాయుడు, సర్పంచ్ వెట్టి ప్రసాద్, కార్యకర్తలతో తదితర నాయకులు పాల్గొన్నారు

చిత్తూరులో విశ్వహిందూ పరిషత్ ర్యాలీ

విశాలాంధ్ర - చిత్తూరు: అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో ఇటీవల వీరభద్ర స్వామి ఉత్సవాల్లో భాగంగా ఊరేగింపు పై ముస్లింలు చేసిన దాడులను నిరసిస్తూ చిత్తూర్ నగరంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. చిత్తూర్ గాంధీ విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ రాయచోటి పట్టణంలో తరచు ముస్లింలు హిందువులపై ఏదో విధంగా దాడులు చేయడానికి ప్రయత్నిస్తున్నారని వాపోయారు, శాంతియుతంగా కొనసాగుతున్న ఊరేగింపు పై రాళ్ల దాడులు చేయడం శోచనీయమన్నారు. ఇకపై ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని విన్నవించారు.

బోయకొండ గంగమ్మ కు వేలంపాట ద్వారా రూ. 2.96 కోట్లు ఆదాయం

విశాలాంధ్ర - చౌడేపల్లి: మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మ కార్యాలయం నందు జరిగిన వేలంపాట ద్వారా అమ్మవారికి రెండు కోట్ల 95 లక్షల 65 వేల రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఈవో ఏకాంబరం తెలిపారు కొండపైన కొబ్బరికాయలు పూజ సామాగ్రి విక్రయించుకున్న హక్కు ఏడాది పాటు 52 లక్షల 50 వేల రూపాయలు హెచ్చుగా పడి శివకుమార్ విక్రయించుకున్న హక్కు కొండపైన పూల హారాలు నిమ్మకాయలు వాడిబాల సామాగ్రి చీరలు జాకెట్లు వేలం ద్వారా 42 రక్షలకు ఎచ్చు పాటదారుడు విక్రయించుకున్న హక్కుగణపతి దక్కించుకున్నారు దేవస్థానం పంచాయితీ చెందిన టోల్గేట్ను నిర్వహించుకున్న హక్కు 68 లక్షల 50 వేల రూపాయలు హెచ్చుపాటదారుడు %ు% రమణ కు 68 లక్షల 50 వేల రూపాయలు కొండపైన పెద్ద భోగం చిన్న భోగం సేకరించుకుని హక్కును 86 లక్షల 15 వేల రూపాయలు వెంకటేష్ హెచ్చుగా సమర్పించు చీరలు రవికిలను విక్రయించుకున్న హక్కు పొందాడు అమ్మవారి సమర్పించు భక్తాదులు చీరలు రవికలు సేకరించుకున్న హక్కు హెచ్చుగా పాడి 46 లక్షల 50 వేల రూపాయలకు గంగులప్పావు దక్కించుకున్నాడు ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి శశి కుమార్ సీఐ రాంగోపాల్ ఎస్సై నాగేశ్వరరావు ఆలయ సిబ్బంది పాటదారులు తదితరులు పాల్గొన్నారు

పరీక్ష సామగ్రి పంపిణీ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: పట్టణంలోని పానగల్‌లోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు కాంగ్రెస్ నియోజకవర్గం ఇన్‌ఛార్జి తలపా దామోదరంరెడ్డి సోమవారం పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కీలకమైన 10వ తంగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోమలాదేవి, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు బాల గురుమూర్తి, కాంగ్రెస్ నేతలు కరీముల్లా, సురేంద్రరెడ్డి, చెరుకుతోట రాహుల్, ఆంటోనీ, మునిరాజా, కామి నాగరాజు, గుణశేఖర్, తేజ, మహేష్, నాగరాజు, సంతోష్, మాస్, తరుణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - సత్యవేడు: మహిళల సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక విజయాలను స్మరించుకునేందుకే మహిళా దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నట్లు నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి చెంచు లయ్య గుర్తుచేశారు. సోమవారం సత్యవేడు ఎన్ఎంయు రామ్మోహన్ రావు భవనంలో జిల్లా ఎన్ఎంయు అధ్యక్షులు ఎస్‌జె పెరు మాళ్ ఆధ్వర్యంలో డిపో సెక్రటరీ బాబు పర్యవేక్షణలో పలువురు మహిళా ఉద్యోగులతో కలిసి మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహించారు. అనంతరం మహిళా దినోత్సవం పురస్కరించు చుకొని డిపోలో పనిచేస్తున్న పలువురు మహిళా కండక్టర్లను నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయు వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్, ఎంఈఓ 2 ఉష, ప్రభుత్వ వైద్యులు ప్రేమ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ శ్రేణుల సంబరాలు

విశాలాంధ్ర - గూడూరు: ఎమ్మెల్సీ అభ్యర్థిగా మరోసారి బీద రవిచంద్రకు టిడిపి అధినేత చంద్రబాబు అవకాశం కల్పించడంతో పట్టణంలో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. టిడిపిలో అనేక పదవులు అలంకరించిన బీద రవిచంద్రకు మరోసారి ఎమ్మెల్సీ అవకాశం దక్కింది. స్థానిక టిడిపి కార్యాలయంతో గడియారం స్తంభం వద్ద నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బాణా సంచా పేల్చారు. స్వీట్లు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. టిడిపి జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య మాట్లాడుతూ.. పార్టీకి వీర విధేయుడిగా ఉన్న బీద రవిచంద్ర పేరును ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడం పై సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంబరాల్లో నాయకులు రహీమ్, సుధాకర్, ఓమ్, సునీల్, ముమ్మడి వెంకటేశ్వర్లు, చరణ్, సందీప్, సాయి, శ్రీనివాసులు, అమరయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతిని కాపాడుకుందాం

- ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించండి: లలిత్ చంద్ర

విశాలాంధ్ర - తిరుపతి: యాంటీ-ప్లాస్టిక్ అవేర్నెస్ అసోసియేషన్ అనేది సమాజాన్ని మెరుగుపరచడానికి చురుకుగా పనిచేస్తున్న ఒక స్వచ్ఛంద సంస్థ, సామాజిక మాధ్యమాల ద్వారా తిరుపతి లో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ఈ సంస్థ యొక్క లక్ష్యం అని యాంటీ ప్లాస్టిక్ అవేర్నెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లలిత్ చంద్ర అన్నారు.పర్యావరణ ప్రజా సంక్షేమం వైపు, ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికట్టడం మన నగరానికి తక్షణ అవసరం అని తెలియజేశారు. యాంటి ప్లాస్టిక్ అవేర్నెస్ అసోసియేషన్ ప్రజలకు అవగాహన కల్పించి, పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించే ప్లాస్టిక్ వ్యతిరేక అవగాహన ప్రచారాన్ని ప్రారంభించే ందుకు ఆసక్తిగా ఉన్నామని కార్పొరేషన్ కమిషనర్‌కి వినతి పత్రాన్ని అందించి సమస్య యొక్క ఉద్దేశాలను తెలియపరిచారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్, మెప్మా మద్దతుతో, మేము అటువంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు సిద్ధంగా ఉన్నామని కార్పొరేషన్ కమిషనర్‌కి తెలియపరుస్తూ అందుకుగాను సహాయ సహకారాలు కావాలని కోరారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించ డానికి స్థానిక వ్యాపారాలు, వీధి విక్రయదారులను ప్రోత్సహించడం, పాఠశాలలు, మార్కెట్లు. బహిరంగ ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం మా యొక్క సంస్థ యొక్క లక్ష్యం అని తెలియజేశారు. అదేవిధంగా ప్రభుత్వ సహాయంతో, మున్సిపల్, మెప్మా అధికారుల సహాయంతో ప్రత్యామ్నాయ ంగా వస్త్రం, జనప నార సంచులను ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. తొందరలో ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ డ్రైవ్‌ల కోసం వాలంటీర్లను ఏర్పాటు చేయడం కూడా జరుగుతుందన్నారు.ప్లాస్టిక్ వినియోగానికి వ్యతిరేకంగా ప్రస్తుత నిబంధనలను అమలు చేయ డానికి మున్సిపాలిటీ, మెప్మా అధికారుల సమన్వయం చేసుకొని ఈనెల 22వ తారీకు శనివారం నాడు ఓ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. స్వచ్ఛ సర్వేక్షణ్లో ముందుకు దూసుకు వెళ్తున్న తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో.. కలిసి నగరంలో విస్తృతంగా ప్రచార కార్యక్రమాలను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. తిరుపతిని పరిశుభ్రమైన మరింత పర్యావరణ బాధ్యత కలిగిన నగరంగా తీర్చిదిద్దడంలో ఆంటీ ప్లాస్టిక్ అవేర్నెస్ అసోసియేషన్ ముందు వరుసలో ఉంటుందని తెలియజేశారు.

నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

- సీఎంకు ఎమ్మెల్యే అమరనాథ్ వినతి

విశాలాంధ్ర - పలమనేరు: పలమనేరు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని స్థానిక ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి సోమవారం సీఎం చంద్రబాబును కలిసి విన్నవించారు. శాసనసభ సమావేశాలకు హాజరైన ఆయన సమావేశానంతరం నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోరుతూ సీఎంను తన కార్యాలయంలో ప్రత్యేకంగా కలిశారు. నియోజకవర్గంలో సాగు, తాగునీటి శాశ్వత పరిష్కారానికై గంగన్న శిరస్సు, కైగల్ ప్రాజెక్టుల ఏర్పాటు, రైతుల సౌకర్యార్థం మోడల్ మార్కెట్ యార్డ్ ఏర్పాటు, విద్యార్థుల కొరకు సంక్షేమ హాస్టళ్ళు, స్కూల్ భవనలు, బైరెడ్డిపల్లి నందు జామియా మసీద్, షాదీ మహాల్, వి.కోటలో కోల్డ్ స్టోరేజీలతో పాటు కళాశాలల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. అదేవిధంగా ఎన్నికలకు ముందు 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమంలో భాగంగా ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు నిధులను కేటాయించి కోరారు. దీనిపై సానుకులంగా స్పందించిన సీఎం అన్ని విధాల సహకరిస్తామని తెలిపినట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దూళిపాల నరేంద్ర తదితరులు ఉన్నారు.

అర్హులకే ఇంటి స్థలాలు

- తహసిల్దార్ సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: అర్హులైన నిరుపేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేయడానికి సర్వే చేపడుతున్నట్లు తహసిల్దార్ సుబ్రహ్మణ్యం తెలిపారు. మండలంలోని కణమనంబేడు గ్రామంలో సిపిఐ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య ఆధ్వర్యంలోభూ పోరాట కమిటీ సభ్యులు సోమవారం ఇంటి పట్టాలు పంపిణీకి అధికారులు స్పందించాలని వినతిపత్రం అందించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ విశ్వనాథ్ కి కూడా ఇంటి పట్టాలు పంపిణీకి నిరాహార దీక్షకు సానుకూలత చూపించాలని వినతి పత్రం అందించారు. తహసిల్దార్ సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ మించల నల్లయ్య రెవిన్యూ సిబ్బందితో కణమనంబేడు గ్రామంలో ఇంటింటి సర్వే చేపట్టారు, ఇందులో భాగంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ నల్లయ్య మాట్లాడుతూ గ్రామస్తులు ఇంటి

పట్టాల కొరకు సుమారు 177 దరఖాస్తులు అందించక ఇంటింటా సర్వే చేపట్టి అర్హులను గుర్తించడంలో సుమారు 125మందికి ఇంటి పట్టాలు మంజూరు చేయుటకు సన్నాహాలు చేపడుతున్నామన్నారు, ఉమ్మడి కుటుంబంలో ఉన్న వారిని ఎక్కువ శాతం గుర్తించమన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో బాలమురళి, సచివాలయం కార్యదర్శి సుబ్బారావు, భూ పోరాట కమిటీ సభ్యులు చింతపూడి రమణయ్య, ఉచ్చూరు సుబ్రహ్మణ్యం, షణ్ముగం, గోయల్ బాబు, గురవమ్మ, వీరాస్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

వరికి గిట్టుబాటు ధర కల్పించండి

- జనమాల గురవయ్య

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: వరికి గిట్టుబాటు ధర కల్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి జనమాల గురవయ్య డిమాండు చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వరి ధాన్యానికి గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారని జనమాల గురవయ్య ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది ఇదే సమయంలో ఆర్ఎన్ఆర్ 80కిలోల బస్తా రూ.2,400 ధర ఉండేదని... ప్రస్తుతం ఆ ధర రూ.1,650 పడిపోయిందన్నారు. అదేవిధంగా బీపీటీ బస్తా ధర రూ.2,300 నుంచి రూ.1,600కు.. బుడ్డలు బస్తా రూ.1.800 నుంచి రూ.1,600 కు.. 4.16కి 38 రకం రూ.2,100 నుంచి రూ.1,400కి పడిపోయిందన్నారు. రైతులు రాత్రింబగల్లు కష్టపడి పండించిన పంటకు పెట్టుబడి కూడా గిట్టదం లేదన్నారు. రైతులు పెట్టుబడికి తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక పోతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో పూర్తి విఫల మైందని జనమాల గురవయ్య ఆరోపించారు. రైతులను మోసం చేస్తున్న దళారీలపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా రైతుల బతుకులు చిన్నాభిన్నమై పోవడం తప్ప.. వారి బాగు కోరుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. రైతులు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని డిమాండు చేశారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

విశాలాంధ్ర - గూడూరు: వాహనాలు నడిపే వారంతా నిబంధనలు పాటించాలని ఉల్లంఘిస్తే అపరాధ రుసుము విధించడంతోపాటు, కేసులు నమోదు చేస్తామని గూడూరు రూరల్ ఎస్. ఐ మనోజ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం గూడూరు మండల పరిధిలోని పోటు పాలెం కూడలి వద్ద వాహన తనిఖీలు చేపట్టారు ఈ సందర్భంగా రూరల్ ఎస్. ఐ మనోజ్ కుమార్ మాట్లాడుతూ ప్రధాన రహదారుల్లో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నందున వాటి నివారణకు చర్యలు చేపడుతున్నామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు. వాహనాలు అతివేగంతో నడిపిన, డ్రైవింగ్ చేసిన చర్యలు తప్ప ఉన్నారు. అనంతరం రాంగ్ రూట్లో వచ్చిన నాలుగు వాహనాల పై కేసు నమోదు చేశారు.

ఈఎస్ఐ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - తిరుపతి: ఈఎస్ఐసి ఆవిర్భావ ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. శ్యాంబాబు కార్మికుల అభ్యున్నతి, ఆరోగ్యం కోసం కార్మిక రాజ్య బీమా సంస్థ.. అందిస్తున్న పథకాలను, వైద్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి ఈఎస్ఐ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. ఎం. శ్యాంబాబు పేర్కొన్నారు. స్థానిక ఆర్‌సి రోడ్‌లోని ఈఎస్ఐ ఆసుపత్రిలో సోమవారం ఏర్పాటు చేసిన 74వ ఈఎస్ఐ కార్పొరేషన్ ఆవిర్భావ మాసోత్సవాల ముగింపు కార్యక్రమంలో డాక్టర్ శ్యాంబాబు, ఇతర డాక్టర్లు మాట్లాడుతూ కార్మికుల ఆరోగ్యం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో చర్యలు తీసుకొంటున్నాయని, ఈఎస్ఐ అందిస్తున్న సేవల పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. తిరుపతి ఆసుపత్రిలో లబ్ధిదారులకు మరిన్ని వైద్య సేవలు పెంచేందుకు చర్యలు చేపట్టి నట్లు మెడికల్ సూపరింటెండెంట్ శ్యాంబాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్, స్పెషలిస్ట్ డాక్టర్స్ కె.శ్రీధర్, రామకృష్ణ, పద్మావతి, సునీత, ఆఫీస్ అధికారి ఎం.నారాయణప్ప, నర్సింగ్ అధికారిణిలు అమ్ములు, డి. విజయకుమారి, ఇతర డాక్టర్లు, సిబ్బంది, లబ్ధిదారులు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

విశాలాంధ్ర - సత్యవేడు: నాగలాపురం మండలం ఎస్ఎస్ పురం జెడ్పీ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు శ్రీకాళహస్తికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు, ఆంధ్రశ్రీ అవార్డు పుష్కర గ్రహీత డాక్టర్ వై కోటేశ్వర్ బాబు పరీక్ష సామాగ్రిని అందజేశారు. సోమవారం పాఠశాల ప్రాంగణంలో హెచ్ఎం గోపి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. 10వ తరగతి చదువుతున్న 51 మంది విద్యార్థులకు ప్యాడ్లు, పెన్సిల్, రబ్బర్, పెన్నులు అందజేశారు. గత కొన్నేళ్లుగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నానని, అందులో భాగంగా మూడేళ్లుగా విద్యార్థులకు పరీక్ష సామగ్రిని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా కోటేశ్వర బాబును పాఠశాల హెచ్ఎం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

చెత్తాచెదారాలతో నిండిన కాలువలు

- పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి

విశాలాంధ్ర - పెనుమూరు: మండల కేంద్రంలోని పెనుమూరులో సాయి నగర్ కాలనీలో ఉన్నటువంటి పంచాయతీ కాలువలు చెత్తాచెదారంతో నిండిపోయి దుర్వాసనతో ఉన్నాయి వేసవి కాలం కావున దోమలు ఎక్కువ కావడంతో ఈ కాలనీలో ఉన్నటువంటి నివాసకులు. చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది కాల్వ పక్కనే ఉన్నటువంటి ఒక స్కూల్ నందు పిల్లలు ఉన్నారు ఈ కాలవ దుర్వాసన వలన పిల్లలకు కూడా అనారోగ్యపాలయ అవకాశాలు ఉన్నాయి. ముఖ్య కారణం ఏమిటి పంచాయతీలో సర్పంచ్ లేకపోవడం వలన అధికారాలన్నీ స్పెషల్ ఆఫీసర్ పంచాయతీ కార్యదర్శులు నలిగిపోతుంది పంచాయతీ అన్నారు. అన్ని పంచాయతీలందు స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్దిగ్గింగా కొనసాగిస్తే పంచాయతీ నందు తూతూ మంత్రంగా నిర్వహించడం జరిగిందన్నారు కావున పంచాయతీలో కాలువలను శుభ్రం చేయించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

ఇంగ్లీష్ మీడియం పేదవాడికి అందని ద్రాక్షేనా?

- మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

- యువత పోరుబాటను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: సూళ్లూరుపేటలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో వైయస్సార్సీపి సులురుపేట మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సంజీవయ్య మాట్లాడుతూ ఈనెల 12వ తేదీ నెల్లూరులో యువత పోరుబాట కార్యక్రమాన్ని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు నిర్వహిస్తున్నామని ప్రతి విద్యార్థి, ప్రతి యువత, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ నిలిపివేయడం వలన ఎంతోమంది పేద విద్యార్థులు చదువుకోలేని పరిస్థితిలో ఇబ్బందులు పడుతున్నారని తమ నాయకులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు జిల్లాల్లో యువత పోరుబాట కార్యక్రమాన్ని చేపట్టి జిల్లా పాలన అధికారికి మెమరాండం అందజేయాలని తెలిపారున్నారు. నెల్లూరులో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం నుండి ర్యాలీగా బయలుదేరి కలెక్టర్ కార్యాలయా నికి చేరుకుంటామన్నారు. పేదరికం పోవాలంటే విద్య, వైద్యం ప్రతి పేదవాడికి అందాలనే సంకల్పంతో వైయస్ రాజశేఖర్ రెడ్డి ఫీజు రీయంబర్స్మెంట్ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు, పేదవాడు చదువుకుంటే వారి జీవితాల్లో మార్పు వస్తుందని ఉచితంగా పేదవాన్ని చదివించాలని సంకల్పంతో 2004లో అధికారంలోకి వచ్చినప్పుడు కుల మతాలకు అతీతంగా ప్రతి పేదవాడుని ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్ కోర్స్, చదవాలని సంకల్పంతో ఫీజు రీయింబర్స్మెంట్ను ప్రారంభించిన గనత వైయస్సార్ అన్నారు. ప్రతి పేదవాడు మంచి ప్రైవేటు హాస్పిటల్లో వైద్యం చేయించుకోవాలని పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందించాలని సంకల్పంతో ఆరోగ్యశ్రీ ప్రారంభించారు. అలాగే 108 వాహనం ద్వారా ఆసుపత్రిలో వైద్య సేవలు పొందేందుకు పేదల కోసం 108 ప్రారంభించారును. ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి పేదవాడు అంటే గిట్టదని పేదవాడు పేదవాడు గానే ఉండాలని అందువల్లనే ఫీజు రీయింబర్స్మెంట్ పేదవాడికి అందని ద్రాక్షలాగా మార్చారన్నారు. వైయస్సార్సీపి పార్టీ మట్టి నుండి వచ్చిన పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి, వార్డు సభ్యులు, మిజూరు రామకృష్ణారెడ్డి, అలవల సురేష్, అయితా శ్రీధర్, జెట్టి వేణు యాదవ్, కృపాకర్ రెడ్డి, ఆబాకు రమేష్ రెడ్డి, రాజారెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, చిన్ని సత్యనారాయణయ్య, కాకి శ్రీరామ్మూర్తి, మోహన్ రెడ్డి, భగవాన్ దాస్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష సామాగ్రి అందజేత

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: హెల్పింగ్ హాండ్స్ సంస్థ వ్యవస్థాపకులు మునీర్ భాష సహాయ సహకారాలతో శ్రీకాళహస్తి తెలుగు గంగ కాలనీలో ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్, స్కూల్లో పదోతరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు వారికి కావలసిన పరీక్ష సామాగ్రి పెన్ను, పెన్సిల్, ప్యాడ్ ఇతర సామాగ్రి ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ స్కూల్ పదోతరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణి చేయడం అభినందనీయమని, సంస్థ వ్యవస్థాపకులు అయిన మునీర్ భాషకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. విద్యార్థులు బాగా పరీక్షలు రాసి, మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని విద్యార్థులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ దామోదర్ నాయుడు, వైస్ ప్రిన్సిపల్ లలితమ్మ, సంస్థ సభ్యులు మల్లీశ్వరి, దర్గా, సయ్యద్ బాబా ఫరీద్, వాసుదేవరావు, ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆమనగంటి శ్రీరాములు జయంతి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: ఏపీ ఎన్జీవో సంఘం వ్యవస్థాపకులు ఆమనగంటి శ్రీరాములు 104వ జయంతి వేడుకలు సోమవారం శ్రీకాళహస్తిలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆమనగంటి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి శ్రీరాములు చేసిన పోరాటాలను ఈ సందర్భంగా నేతలు కొనియాడారు. అనంతరం ఏపీఎన్జీవో మాజీ నేతలు పయని, పురుషోత్తం గౌడ్, వెంకయ్య, భక్తవత్సలంను ప్రస్తుత అధ్యక్షులు చెంచురత్నం యాదవ్, కార్యదర్శి సి.నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఉద్యోగులు అందరూ కూడా ఐక్యతతో ఉండాలని ఈ సందర్భంగా వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎన్జీవో సంఘం నేతలు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లు పంపిణీ చేసిన పిళ్కారి ఫౌండేషన్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: పట్టణంలోని వివిధ పాఠశాలల నందు రాబోవు పదో తరగతి పరీక్షలకు చదువుతున్న విద్యార్థులకు పిళ్కారి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్షా కిట్ ఉచితంగా పంపిణీ చేశారు. శ్రీకాళహస్తి పట్నంలోని బాబా అగ్రహారం, రాజీవ్ నగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఎన్టీఆర్ నగర్ లోని గురుకుల పాఠశాల, వెడాం ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పిళ్కారి ఫౌండేషన్ అమరావతి మాట్లాడుతూ ఇంతకుముందు చాలా పాఠశాలలో అనేక సహాయ సహకారాలు అందించిన పిళ్కారి ఫౌండేషన్, మరల రాబోవు పదో తరగతి విద్యార్థులకు పరీక్షా కిట్ల అందించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అలాగే విద్యార్థులకు ఏ అవసరం ఉన్న తప్పక సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిళ్కారి ఫౌండేషన్ అధినేత అమరావతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జోరుగా వంట చెరకు వ్యాపారం

- చూసి చూడనట్టుగా అటవీ అధికారులు

విశాలాంధ్ర - పెనుమూరు: మండలంలోని చుట్టుపక్కల గ్రామాలలో ఉన్నటువంటి వంట చెరుకును అక్రమంగా ట్రాక్టర్లలో లారీలలో రాత్రికి రాత్రి తమిళనాడుకు తరలించేస్తున్నారు అంతేకాకుండా ఇటుక రాయి కోసే అక్రమ వ్యాపారాలు కూడా ఆర్ అండ్ బి రోడ్లల్లో ఉన్నటువంటి చింత చెట్లు పబ్లిక్ స్థలాల్లో ఉన్నటువంటి చింత చెట్లు రాత్రికి రాత్రే ఆదివారం శనివారం రోజుల్లో కోసేసి రాత్రికి రాత్రే భారీ వాహనాల్లో తరలించే సున్నారు దీని గురించి ఫారెస్ట్ అధికారులు పట్టించుకోలేదన్నారు ఎవరైనా చెప్తే మాకు తెలియదు. అని చేతులెత్తేస్తున్నారు ఒక వారం ముందు ఒక గవర్నమెంట్ స్థలంలో ఉన్నటువంటి రెండు చింత చెట్లను రాత్రికి రాత్రే స్థానికంగా ఉన్నటువంటి కొంతమంది కలుసుకొని కట్ చేసి తమిళనాడు తరలించేశారు చివరికి పోస్టల్ డిపార్ట్మెంట్ స్థలం కావడంతో బాధితుల పైన కేసు నమోదు చేశారు అప్పటికి కొంతమంది పార్టీ నాయకులు దీని మీద చర్యలు తీసుకొని అధికారుల దృష్టికి తీసుకుపోతే ఫారెస్ట్ అధికారుల నిమ్మకు నీరెత్తినట్టు ఉన్నారు ఇలానే జరుగుతుంటే కొద్దిరోజులకి పెను మూరు చుట్టుపక్కల కనిపించకుండా పోతాయి అధికారుల చర్యలు తీసుకుని బాధితులపై కఠిన చర్యలు తీసుకుంటే ఇలా పని చేయకుండా ఉంటారు అని ప్రజలు వాపోతున్నారు.

నిరాహార దీక్షను జయప్రదం చేయండి

- సిపిఐ చిన్ని రాజ్ పిలుపు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని కనమనంబేడు గ్రామ దళితులు ఇంటి స్థలాలు కోసం నిరాహార దీక్ష చేపట్టుటకు సత్యవేడు నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి ఆంబాకం చిన్ని రాజ్ ఇంటి స్థలాల పోరాట కమిటీ సభ్యులు సోమవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ రెవెన్యూ లెక్క దాఖలాలో ఉన్న 252,253,254, సర్వే నెంబర్లలో సుమారు ఎ 1,75 సెంట్లు భూమిని అర్హులైన నిరుపేదలకు పంపిణీ చేయాలని గత సంవత్సరం నుంచి పోరాటం చేపడుతున్నామన్నారు, రెవిన్యూ అధికారులు నిర్లక్ష్య వైఖరితో ఇంటి పట్టాలకు నోచుకోలేదు దీనిపై జిల్లా కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారి, లకు వినతి పత్రాలు అందించడం జరిగిందన్నారు, అధికారుల నిర్లక్ష్య వైఖరితో ఈనెల 12వ తేదీన తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆమరణ నిరాహార దీక్ష పూనుటకు గ్రామస్తుల సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ పి హరినాథ్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి ప్రజా సంఘాల జిల్లా నాయకులు పాల్గొన్నారని తెలిపారు, సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య, చింతపూడి రమణయ్య, కొప్పుల షణ్ముఖం బాబు, ఉచ్చూరు దేవకుమార్, ఉచ్చూరు గురవమ్మ, భూ పోరాట కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కంచెను తొలగించండి.. ఇళ్ల స్థలాలను అప్పగించండి

విశాలాంధ్ర - కార్వేటినగరం: కంచెను తొలగించి ప్రభుత్వం ఎస్టీలకు అందించిన ఇళ్ల స్థలాలను మాకు అప్పగించాలని మేజర్ పంచాయతీ కార్వేటినగరంలోని రాశాతోట వీధికి చెందిన ఎస్టీకాలనీ వారు సోమవారం మండల తహసీల్దార్కు వినతిని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 1989 సంవత్సరంలో కాశాతోట వీధిలో నివాసం ఉంటున్న ఎస్టీసామాజిక వర్గానికి చెందిన 25 మందికి పైగా సర్వే నెంబర్ 938/1, 338/3లో ప్రభుత్వం ఇంటి స్థలాలను మంజూరు చేసింది. అయితే సమీపంలో ఉన్న ఓ రైతు పేదలకు ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలాలతో పాటు కాలువ పరంబోకు, అదే విధంగా కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన భూమి, ప్రభుత్వ భూమిని కలిపి ఆక్రమణకు గురిచేసి యథేచ్ఛగా పెంచింగ్ వేశారని, అలాగే కోట చెరవుకు వెళ్లే కలుజు కాల్వను కూడా ఆక్రమించుకున్నట్లు వివరించారు. మండల తహసీల్దార్ స్పందించి పేదలకు పంపిణీ చేసిన ఇంటి స్థలంతో పాటు. ఆలయ భూమి, ప్రభుత్వ భూమిని కాపా డుకోవాలని కోరారు. అలాగే ఎలాంటి అనుమతులు లేకుండా ఇదే సర్వే నెంబర్లో లో ప్రైవేటు సెల్ టవర్ను నిర్మాణం చేసి ప్రతి నెల బాడుగ అందుకుంటున్నాడని. సెల్ టవర్ నివశాలకు కూతవేటులో ఉన్నందున ఎప్పుడు ఎలాంటి ప్రమా దం చోటు చేసుకుంటుందోనని భయభ్రాంతులకు గురవుతున్నట్లు వెల్లడించారు. వారి వెంట కాశా తోట కాలనీ వాసులు ఉన్నారు.

8కేజీల గంజాయి స్వాధీనం

- వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర - చిత్తూరు: నగరంలో గంజాయి విక్రయించడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి ఎనిమిది కేజీలు గంజాయి ద్విచక్ర వాహనం సెల్ ఫోన్ స్వాధీనం చేసుకు న్నట్లు చిత్తూర్ వన్ టౌన్ సీఐ జయరామయ్య తెలిపారు. చిత్తూర్ నగరం మిట్టూరు సమీపంలో గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం రావడం తో అక్కడ అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తిని అదు పులోకి తీసుకోవడంతో అతను వద్ద ఉన్న ఎని మిది కేజీలు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. చిత్తూరు నగరం మిట్టూరు అన్నా స్వామి మొదలియార్ స్ట్రీట్ కు చెందిన మనిగండ అనే వ్యక్తి ఇచ్చాపురం నుంచి గంజాయి తీసుకొచ్చి చిత్తూరులో విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఈ వ్యవహారంలో మరికొంతమంది పాత్ర ఉందని దీ నిపై దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ చెప్పారు. మణికంఠను అరెస్ట్ చేసి రిమాండ్ పంపినట్లు తెలిపారు.

శ్రీకాళహస్తికి భూగర్భ డ్రైనేజీ అవసరం

- రెవెన్యూ ఆఫీసులు బాగు చేయండి
- అసెంబ్లీలో ఎమ్మెల్యే బొజ్జల

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: పవిత్ర పుణ్యక్షేత్రంగా బాసిల్లుతున్న శ్రీకాళహస్తి పట్టణంలో భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ అవసరమని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. ఈ వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ అసెంబ్లీలో సోమవారం ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో మురుగు కాలువల శుభ్రత గురించి పూర్తిగా గాలికొదిలేశారని చెప్పారు. ఈ పనులకు కూడా నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఆర్డీవో కార్యాలయంతో పాటు తహసీల్దారు కార్యాలయాలు దుస్థితిలో ఉన్నాయని తెలిపారు. తొట్టంబేడు తహసీల్దారు కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరుకుని పైస్లాబు నుంచి పెచ్చులు ఊడిపడుతున్నాయని, వర్షం వస్తే కార్యాలయమంతా ఉరుస్తోందన్నారు. రేణిగుంట కార్యాలయం దుస్థితిలో కొట్టుమిట్టాడుతోందని చెప్పారు. కిటికీల తలుపులు లేక పాత బట్టలు అడ్డుగా పెట్టి విధులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. దుస్థితికి చేరుకున్న ఈ భవనాల వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ఉద్యోగులు ఆందోళన చెందుతూ విధులు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అలాగే శ్రీకాళహస్తి పురపాలక సంఘంలో ఒక లక్షకుపైగా జనాభా, శ్రీకాళహస్తి రూరల్ మండలంలో 85వేల మందికిపైగా జనాభా ఉన్నా రెండింటికి కలిపి ఒకటే తహసీల్దారు కార్యాలయం ఉందన్నారు. దీనిని విభజించి పురపాలక సంఘానికి, రూరల్ మండలానికి వేర్వేరు కార్యాలయాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఇక ఆర్డీవో కార్యాలయ పరిస్థితి చూస్తే కనీస వసతులు కూడా లేవన్నారు. ఇక్కడకు నిత్యం అధిక సంఖ్యలో ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడానికి వస్తున్నారని కనీసం ఆఫీసులో కొంత సమయం ఉండడానికి కూడా వీలులేని పరిస్థితి ఉందన్నారు. ఇలా సమస్యల వలయంలోనున్న రెవెన్యూ కార్యాలయాల మహర్దశకు నిధులు మంజూరు చేయాలని కోరారు. రెవెన్యూ కార్యాలయ భవనాల దుస్థితిపై అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం పట్ల రెవెన్యూ ఉద్యోగులు తమ హర్షం వ్యక్తం చేశారు.

ఫల సరుకులు పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు: గూడూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి నెల జరిగే హెల్పేజ్ కార్యక్రమం సోమవారం రోటరీ భవనంలో జరిగింది. ఈ కార్యక్రమంలో 25 మంది నిరు పేద వృద్ధులకు ఫలసరుకులు ఇవ్వడమైనది. ఈ సందర్భంగా. మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని పెంపొందించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు రోటేరియన్ శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి రోటేరియన్ జిజి నాయుడు, పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్ రోటేరియన్ బి.మయూరి శ్యామ్ యాదవ్ , రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ వైసీపీ మైనారిటీ సెల్ అధ్యక్షులుగా కరమల వల్లీ

విశాలాంధ్ర - తిరుపతి రూరల్: చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ ఆర్ సీపీలో జోష్ నెల కొంది. చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సిఫార్సుల మేరకు చంద్రగిరి నియోజక వర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులుగా కరమల వల్లీ నియమితుల య్యారు. వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చంద్రగిరి నియోజక వర్గ అనుబంధాల విభాగాల అధ్య క్షులను నియమించిన విషయం తెలిసిందే. మైనారిటీ విభాగంలో వైఎస్సార్ సీపీ ఆవి ర్భావం నుంచి క్రియాశీల కంగా వ్యవహరి స్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న కరమల వల్లీ ని పార్టీ అధిష్టానం గుర్తించి మైనారిటీ సెల్ చంద్రగిరి నియోజకవర్గ అధ్య క్షులుగా నియమించింది. పార్టీలో మొదటి నుంచి పనిచేసిన వారికి గుర్తింపు లభిస్తుందని చెప్పడానికి కర మల వల్లీ నిదర్శనమని చెప్ప వచ్చు. కరమల వల్లీకి మైనారి టీ నాయకులతో పాటు నియో జకవర్గంలోని ప్రజలను కలిపు కోపోయే మనస్తత్వం, వాక్చా తుర్యం, ప్రజలతో మమేకమై అందరితో స్నేహ భావంతో ఉంటూ నియో జక వర్గ ప్రజ లందరికీ సుపరిచితుడు.ఈ సందర్భంగా కరమల వల్లీ మాట్లాడుతూ జిల్లా మొత్తం మైనారిటీలను ఏకం చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు.తనపై నమ్మకం ఉంచి పార్టీ చంద్రగిరి నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులుగా నియమించిన చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి,మాజీ తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

అంగన్వాడీ కార్యకర్తల అరెస్టు తగదు

వేతనాలు పెంచేంత వరకు మహా ధర్నా ఆగదు

విశాలాంధ్ర - కార్వేటినగరం: పెరిగిన నిత్యవ సర సరుకుల దృష్ట్యా, శ్రమకు తగ్గ వేతనం పెంచాలని డిమాండ్ చేయడానికి బయలు దేరిన అంగన్వాడీ కార్యకర్తలను అరెస్టు చేసి నిర్బంధించడం అధికార ప్రభుత్వానికి తగదని కార్వేటినగరం ఐసీడీఎస్ ప్రాజెక్టు అధ్యక్షురా లు విజమ్మ అన్నారు. అంగన్వాడీ కార్యకర్తల డిమాండ్లను పరిష్కరించాలని సోమవారం ఐసీ డీఎస్ కార్యాలయం నుంచి మండల కార్యాల యం వరకు ర్యాలీ నిర్వహించి నిరసన తెలి పారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలకు రూ.26 వేలు అందించా లని, అలాగే మిని అంగన్వాడీ వర్కర్లను మె యిన్ అంగన్వాడీ వర్కర్లుగా గుర్తించి జీవా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభు త్వం అందించే సంక్షేమ పథకాలను అంగన్వాడీలకు అందించాలని, ప్రీస్కూల్ కిట్లు, ప్రతి సెంటర్కు ప్రింటింగ్ రిజిస్టర్లు సరఫరా చేయాలని కోరారు. అదే విధంగా అంగన్వాడీకి వచ్చే ప్రీ స్కూల్ పిల్లలకు సాయంత్రం స్నేక్స్ పంపిణీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేంత వర కు మహా ధర్నా ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్ల యూనియన్ నాయకులు చెంచులక్ష్మి రెడ్డెమ్మ దేశమ్మ, హేమ, లక్ష్మీనరసమ్మ, పద్మ, ఉమ రాణి, సుగుణ, నాగమ్మ పలువురు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి అందజేత

విశాలాంధ్ర - చిల్లకూరు: చిల్డ్రన్ హోమ్ లో పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు పీపుల్ వెల్ఫేర్ అండ్ చైల్డ్ ఎడ్యుకేషన్ ట్రస్టు నిర్వాహకులు పోతుగుంట మల్లిఖార్జున రావు మంగళవారం జామెంట్రీ బాక్స్లు, ప్యాడ్లు, పెనాలు, పెన్సిళ్ళు తదితర సామగ్రిని పంపిణీ చేశారు. పదవతరగతిలో మంచి ర్యాంకులు సాధిస్తే ట్రస్టు తరపున మంచి బహుమతులు ఇస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆనా దాశ్రమం వార్డెన్ బిజేంద్ర కూమార్, ట్రస్టు సబ్యులు చిల్లకూరు అరుణ్ బాబు, బాబు తదితరులు పాల్గొన్నారు.

బీద రవిచంద్ర యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపిన గురవారెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీగా ఎంపికైన జాతీయ తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బీసీ నాయకులు నాయకులు బీద రవిచంద్ర యాదవ్‌కు సోమవారం అమరావతిలో నామి నేషన్ సంద ర్భంగా వారిని రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి కలిసి శ్రీకాళహస్తీశ్వరుని శేష వస్త్రంతో సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. రాయలసీమ నుండి బీసీకి చెందిన బిటి నాయుడు ఎమ్మె ల్సీగా ఎంపిక కావడంతో వారిని సత్కరించి శుభాకాంక్షలు అందజేశారు. పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు డాక్టర్ శ్రీపతి బాబు, గురువారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లో తెలుగు దేశం పార్టీ కూటమీ ప్రభుత్వం చంద్ర బాబు నాయుడు, నారా లోకేష్ మూడు ఎమ్మెల్సీలు బలహీనవర్గాల వారికి ఇచ్చి అందులో బీసీలకు రెండు స్థానాల కేటాయించడం, ఎస్సీ మహిళకు ఒక స్థానాన్ని కేటాయించడం హర్షించదగ్గ పరిణామం అన్నారు. ఇది బీసీలు, బలహీన వర్గాల ప్రభుత్వానికి నిదర్శనం అన్నారు. ఈ ఎంపిక, అదేవిధంగా ఇటువంటి అవకాశాలు ఇచ్చిన చంద్రబాబు నాయుడికి, లోకేష్ బాబుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామన్నారు.

తడలో స్కానర్ల ద్వారా దోపిడీ

విశాలాంధ్ర - తడ: మండల కేంద్రమైన తడలో వ్యాపారస్తుల వద్ద దుండగులు స్కానర్ల ద్వారా దోపిడీకి పాల్పడ్డారు. తడ కండ్రిగ బజారులో వ్యాపారాలు చేస్తున్న వ్యాపారస్తుల షాపుల వద్దనున్న స్కానర్లపై దుండగుల స్టిక్కర్లను అంటించి నగదు దోపిడీ చేసిన సంఘటన ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకోగా సోమవారం ఈ దోపిడీ వెలుగులోకి రాగా వ్యాపారస్తులు తమ నగదు దోపిడీకి గురైందని ఆందోళన చెందుతున్నారు. ఆదివారం రాత్రి సమయంలో నలుగురు గుర్తుతెలియని యువకులు బజారులో వ్యాపారం చేస్తున్న వ్యాపారస్తుల షాపుల వద్ద స్కార్లపై దుండగులు తెచ్చిన స్టిక్కర్లను అంటించి వెళ్లడంతో సోమవారం ఉదయం నుండి వ్యాపారస్తుల వద్ద నున్న స్టిక్కర్లకు వినియోగదారులు స్కాన్ చేసి డబ్బులు జమచేయగా వ్యాపారస్తులకు ఆ నగదు వారి అకౌంట్లకు చేరక పోవడంతో అనుమానం రావడంతో వ్యాపారస్తులు వారి అకౌంట్లను తనిఖీ చేయగా నగదు వారి అకౌంట్లలో జమ కానట్లు గుర్తించారు. పక్క పక్క షాపుల వ్యాపారస్తులు కూడా ఈ స్కానింగ్ స్టిక్కర్ల ద్వారా నగదు దోపిడీ విషయం బయట పడింది .వెంటనే వ్యాపారస్తులు దుండగులు అంటించిన స్టిక్కర్లను తొలగించి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు .కొంతమంది వ్యాపార సముదాయాల వద్ద గల సీసీ కెమెరాల లో ఆదివారం అర్ధరాత్రి సమయంలో 4 గురు యువకులు వ్యాపార సముదాయాల్లో స్టిక్కర్లను అంటిస్తున్న దృశ్యాలు రికార్డ్ అయ్యాయి. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని స్థానిక వ్యాపారస్థులు కోరుతున్నారు.

మహిళల ఆరోగ్య సంరక్షణతో దేశ ప్రగతి సాధ్యం

విశాలాంధ్ర - కుప్పం: కెడిసి మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో కుప్పం మండలం ఎన్ కొత్తపల్లి గ్రామంలో మహిళా దినోత్సవం ను జరుపుకొన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల ఛైర్పర్సన్ శాంత నాగరాజ్, కళాశాల వైస్ చేర్మెన్ సాగర్ రాజ్, డా. హరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల ఆరోగ్య సంరక్షణతో దేశ ప్రగతి సాధ్యం అని, ఆరోగ్యంపై మహిళలు దృష్టి సారించాలని అన్నారు. మహిళలు మన దేశ ఆర్థిక వ్యవస్థను శాసించే స్థాయిలో వున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సుజన్ రాజు ఆధ్వర్యంలో పాఠ్యపుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర - చౌడేపల్లి: మండలంలోని స్థానిక జడ్పీ హైస్కూల్ నందు చారాల మేకల చిన్న పల్లి చౌడేపల్లి స్కూల్ నందు మేకలసేనపల్లికి చెందిన సుజన్ రాజు తన సొంత నిధులతో వందమంది విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పెన్నులు, పెన్సిల్లు ఉచితంగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల యూత్ నాయకులు పరమేష్ ప్రకాష్ భూపతి గణపతి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బిందెలతో మహిళల నిరసన

- సర్పంచ్ నీటి ఎద్దడిపై దృష్టి సారించక సమస్యలు

విశాలాంధ్ర - కార్వేటినగరం: గ్రామపంచాయతీ కార్యదర్శితో సమన్వయం లేకుండా సర్పంచ్ వ్యవహరించడం మహిళల ఆవేదన చిత్తూరు జిల్లా, కార్వేటినగరం మండలం ఆర్కేవీబీ పేట గ్రామ పంచాయతీ పరిధిలోని చిన్న వీధిలో 70కి పైగా ఇండ్లకు కొళాయి నీరు అందకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గ్రామపంచాయతీ సర్పంచ్‌కు పలుమార్లు సమస్యను తెలియజేసినా పట్టించుకోవడం లేదని, సమస్యను పరిష్కరించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. నీటి సమస్యను వెంటనే పరిష్కరించకపోతే కలెక్టర్ కార్యాలయానికి బిందెలతో ర్యాలీ నిర్వహిస్తామని హెచ్చరించారు.ఇప్పటివరకు పంచాయతీ కార్యదర్శి కూడా వాయిదాలు వేస్తూ సమస్యను లైట్‌గా తీసుకుంటున్నారని మహిళలు ఆరోపించారు. సర్పంచ్ సమన్వయంతో పనిచేయడం లేదని ఆరోపించిన వారు, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బిందెలతో నిరసన తెలిపారు. పై అధికారులు వెంటనే చర్యలు తీసుకుని నీటి సమస్యను పరిష్కరించాలని, తమకు న్యాయం చేయాలని మహిళలు డిమాండ్ చేశారు.

జాతీయస్థాయి ఒలంపియాడ్‌లో సత్తా చూపిన విజేత విద్యార్థి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: ఎయిమ్స్ అకాడమీ వారు జాతీయ స్థాయిలో నిర్వహించిన ఒలంపియాడ్ హంట్ పరీక్షలలో జాతీయ స్థాయిలో విజేత పాఠశాల విద్యార్థిని 6 వ స్థానాన్ని కైవసం చేసుకుంది. విజేత పాఠశాల నందు ఏడవ తరగతికి చదువుతున్న భోజేంద్రనాథ్, శోభా తనయుడు ఎ.బి.డిల్లి నాథ్ ఆదివారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించిన అవార్డు వేడుకలలో పాల్గొని గోల్డ్ మెడల్, షీల్డ్ బహుమతిగా అందుకున్నట్లు పాఠశాల డైరెక్టర్ సుబ్బరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి ఎ.బి.డిల్లినాథ్‌ను అభినందించారు. ఈ అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామ్ ఉమా సింగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీద రవిచంద్ర యాదవ్‌ను సన్మానించిన దేవరెడ్డి నాగేందర్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి: కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎమ్మెల్సీ ఎన్నికలు రాగా 5 ఎమ్మెల్సీ కి గాను మూడు టిడిపికి ఒకటి జనసేన పార్టీ మరో ఒకటి భారత జనతా పార్టీకి అభ్యర్థులను ప్రకటించడం జరిగింది. 5 మంది ఎమ్మెల్సీలు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రకు ఎమ్మెల్సీ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. బీద రవిచంద్ర అసెంబ్లీ ముందు శాలువా కప్పి పూలగుచ్చం ఇచ్చి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంచి కృష్ణయ్య, ఐ టి డి పి గోపాల్ కృష్ణ, ప్రసాద్ నాయుడు, సిద్దుల నాయుడు, మురళి నాయుడు, మదన్ మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

యువతపోరు విజయవంతంగా చేయండి

విశాలాంధ్ర - పుత్తూరు: నగరి విద్యార్థులకు అండగా నిలబడి యువతపోరు చేద్దామని మాజీ మంత్రి ఆర్కేరోజా సోదరులు కుమారస్వామి రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం మాజీమంత్రి నివాస కార్యాలయం వద్ద ఆయన యువతపోరు పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాలను దగా చేస్తున్న కూటమి ప్రభుత్వంపై పార్టీపరంగా పోరుబాటకు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు ఇచ్చిన సంగతి అందరికీ విధితమే అన్నారు. ఈ మేరకు ఈ నెల 12వ తేదీన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని యువతపోరు కార్యక్రమం., నిర్వహించను న్నారన్నారు. ఆయన ఆదేశాలు, మాజీ మంత్రి ఆర్కేరోజా సూచనల మేరకు ఫీజు రియింబర్స్‌మెంట్ రాక అవస్థలు పడుతున్న విద్యార్థులకు అండగా ప్రతి కార్యకర్త నిలబడాలన్నారు. నూతనంగా పార్టీపదవులు పొందినవారు ఈ విషయంలో చురుకుగా వ్యవహరించాలన్నారు. స్థానికం గా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించి అనంతరం తిరుపతిలో జిల్లా అధ్యక్షులు కరుణాకర రెడ్డి ఆధ్వర్యంలో జరిగే యువత పోరు కార్యక్రమానికి హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో నగరి, పుత్తూరు మున్సిపల్ చైర్మన్లు, వైస్‌చైర్మన్లు, ఎంపీపీలు, మండల పార్టీల అధ్యక్షులు, బీసీ, ఎస్సీ అనుబంధకమిటీల రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'యువత పోరు'కు తరలిరండి

విశాలాంధ్ర - వెంకటగిరి: మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు మార్చి 12వ తేదీ బుధవారం నిర్వహించనున్న యువత పోరు కార్యక్రమాన్ని వైఎస్ఆర్‌సిపి శ్రేణులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజయవంతం చేయాలని పట్టణ వైఎస్ఆర్‌సిపి కన్వీనర్ పులి ప్రసాద్ రెడ్డి తెలిపారు. స్థానిక నేదురుమల్లి నివాసంలో సోమవారం యువత పోరు పోస్టర్లు ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని మండలాల నుంచి అధిక సంఖ్యలో విద్యార్థులు, నిరుద్యోగులు, యువత పాల్గొనాలని తెలియజేశారు. వసతి దీవెన కింద ఇవ్వాల్సిన నిధులు, ఎన్డీఏ కూటమి ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా నిరుద్యోగ యువతకు నెలకు రూ. 3000లు భృతి ఇవ్వాలని, కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రయత్నాలను ఉపసంహరించుకొని, పేద విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులో ఉంచాలని డిమాండ్లపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఎమ్మెల్యే నారాయణ, ఆరి శంకరయ్య, సుబ్బారావు, నాయకులు కందాటి రాజారెడ్డి, పేచిరాజ్, సిరాజుద్దీన్, రసూల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూలకు 917మంది హాజరు

విశాలాంధ్ర - తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండల ఎంపీడీవో కార్యాలయ సమావేశపు మందిరంలో సోమవారం బీసీ కార్పొరేషన్ రుణాలకు నిర్వహించిన ఇంటర్వ్యూలకు దరఖాస్తుదారులు పెద్దఎత్తున పోటెత్తారు. ఎంపీడీవో కె.రామచంద్ర ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. ఎంపీడీవో కె.రామచంద్ర ఆధ్వర్యంలో బ్యాంక్ మేనేజర్లు క్షేత్రస్థాయిలో దరఖాస్తులను పరిశీలించి అభ్యర్థులకు ఇంటర్వ్యూ చేశారు. ఇంటర్వ్యూకు వివిధ బ్యాంకుల నుంచి 15 మంది బ్రాంచ్ మేనేజర్లు పాల్గొన్నారు. ఆన్ లైన్ లో 1447 మంది అభ్యర్థులు రుణాలకు దరఖాస్తు చేసుకోగా 917 మంది హాజరయ్యారు. అభ్యర్థులు ఎంపిక చేసుకున్న యూనిట్లకు సంబంధించి మీకు అనుభవం ఉందా,వ్యాపారం జరగకపోతే ఎలా రుణాలు తిరిగి చెల్లిస్తారు.మీకు ఏమైనా ఇతర ఆస్తులు ఉన్నాయా అని ఆరా తీశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో రామచంద్ర మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ఆన్ లైన్ దరఖాస్తులను బ్రాంచ్‌ల వారీగా సంబంధిత బ్యాంకు మేనేజర్లకు పంపిస్తామని తెలిపారు. అక్కడే అభ్యర్థులకు రుణాల మంజూరుకు సంబంధించిన సమాచారం ఇస్తారని తెలిపారు. ఇంటర్వ్యూలలో ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది, బ్యాంకుల బ్రాంచి మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

కేక్ కటింగ్ చేసి సంబరాలు చేసిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర - వెంకటగిరి: వెంకటగిరి శాసనసభ్యులు శ్రీ కురుగొండ్ల రామకృష్ణ గారి ఆదేశాల మేరకు పట్టణములో త్రిభువని సెంటర్ నందు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ బీద రవిచంద్ర యాదవ్ శాసనసభ్యుల కోటా నుంచి టిడిపి తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపికైనందున బాణాసంచా పేల్చి, కేక్ కటింగ్ చేసిన కూటమి ప్రభుత్వం ముఖ్య నాయకులు కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో పట్టణ, రూరల్ అధ్యక్షులు, రాష్ట్ర, తిరుపతి పార్లమెంట్ కమిటీ నాయకులు, పట్టణ కమిటీ నాయకులు కార్యకర్తలు, యువత, ఐటీడీపి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల డిమాండ్‌లకు పరిష్కారం చూపాలి

విశాలాంధ్ర - వి కోట: ఆంధ్రప్రదేశ్ పంచాయతీ ఉద్యోగులు, కార్మికుల యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 17 న విజయవాడ లో జరిగే మహాధర్నా జయప్రదం చేయాలని సిఐటియు కోరింది. కార్మికుల కనీస వేతనాలు, గుర్తింపు కార్డులు, పి ఎఫ్, ఈ ఎస్ ఐ, ప్రమాద బీమా, టెండర్ల విషయంలో హైకోర్టు తీర్పు అమలు, 132, 142, 680, జీవోల అమలు తదితర డిమాండ్ల సాధన కోసం మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్న సిఐటియు నాయకులు రాష్ట్రం లోని 13500 గ్రామ పంచాయతీలలో 28000 మంది కార్మికులు సేవలందిస్తున్నారని వారి కనీస కోర్కెల సాధనే లక్ష్యంగామహాధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం వి. కోట గ్రామ సచివాలయంలో సిఐటియు నాయకులు కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కె. మధు, ప్రధాన కార్యదర్శి గోవిందప్ప, కోశాధికారి రామకృష్ణ, మల్లయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్అండ్‌బి బంగ్లా ఎదుట ఏఐవైఎఫ్ ధర్నా

విశాలాంధ్ర - వెంకటగిరి: వెంకటగిరి ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో గతంలో ఆర్ అండ్ బి అధికారులకు పాత కొత్త బ్రిడ్జ్ కూడలి వద్ద తరచూ జరిగే యాక్సిడెంట్ లపై చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి డిఈ ఈ వినతి పత్రం ఇవ్వడం జరిగినది కానీ ఇచ్చి రెండు నెలలైనా చర్యలు తీసుకోలేదని అధికారుల నిర్లక్ష్య వైఖరిని ప్రశ్నిస్తూ ఈరోజు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆర్అండ్‌బి బంగ్లా యందు ధర్నా చేయడం జరిగినది. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఏఐవైఎఫ్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు ఏ జై కృష్ణ మాట్లాడుతూ గతంలో ఇచ్చిన వినతి పత్రంపై ఇప్పటివరకు చర్యలు తీసుకో నందువల్ల గత రెండు నెలల నుండి తరచూ యాక్సిడెంట్లు జరిగాయి. అధికారులు తక్షణమే దీనిపైన చర్యలు తీసుకోకపోతే అన్ని ప్రజా సంఘాలన్నీ ఏకం చేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు. అదేవిధంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పి బాలకృష్ణ మాట్లాడుతూ దీనిపైన తక్షణమే చర్యలు తీసుకోకపోతే పాత కొత్త బ్రిడ్జ్ కూడలి వద్ద రోడ్డుని స్తంభింపచేస్తామని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు ఏ సాయికుమార్ దళిత హక్కుల పోరాట సమితి వెంకటగిరి కార్యదర్శి సెల్వ కుమార్ అధ్యక్షుడు పి సాయికుమార్ వీధి వ్యాపారుల సంఘం అధ్యక్షుడు వి మునీంద్ర వెంకటగిరి ఏఐవైఎఫ్ సభ్యులు చందు సాయి లోకేష్ సాయికుమార్ పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.

తెప్పపై రుక్మిణి సమేత శ్రీకృష్ణస్వామివారి అభయం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్: తిరుమల శ్రీవారి వార్షిక తెప్పోత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం రుక్మిణీ సమేతంగా శ్రీకృష్ణస్వామివారు తెప్పలపై భక్తులకు అభయమిచ్చారు. ముందుగా స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులను శ్రీవారి ఆలయ నాలుగు మాడ వీధుల్లో వైభవంగా ఊరేగించి శ్రీవారి పుష్కరిణి వద్దకు తీసుకొచ్చారు. రాత్రి 7 నుండి 8 గంటల వరకు విద్యుద్దీపాలతో అందంగా అలంకరించిన తెప్పపై స్వామివారు ఆశీనులై పుష్కరిణిలో మూడుసార్లు విహరిస్తూ భక్తులను కటాక్షించారు. వేదం, గానం, నాదం మధ్య తెప్పోత్సవం వేడుకగా జరిగింది. కాగా, మూడవరోజు శ్రీదేవి, భూదేవి సమేతంగా మలయప్పస్వామివారు తిరుచ్చిపై సర్వాలంకార భూషితుడై పురవీధుల్లో ఊరేగిన అనంతరం కోనేటిలోని తెప్పపై ఆశీనుడై మూడుసార్లు విహరిస్తూ భక్తులను అనుగ్రహిస్తారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చినజీయర్ స్వామి, టీటీడీ బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, వీజీవో రామ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రజా వేదికకు 265 అర్జీలు

ప్రతి అర్జీకి నాణ్యతగా పరిష్కారం చూపాలి : కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం తిరుపతి జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో జిల్లా కలెక్టరేట్ కార్యాలయమునకు మారుమూల ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని డివిజన్, మండల స్థాయి వరకు ఆర్డీవోలు తాసిల్దారులు, ఎంపిడిఓలు తదితర అధికారుల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానంతో అర్జీదారుల సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే వర్చువల్ విధానంలో మాట్లాడి పరిష్కారం చూపుతున్నారు. ఈ సందర్భంగా పీజిఆర్ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. డిఆర్ఓ నరసింహులు తో పాటు డిప్యూటీ కలెక్టర్ లు దేవేంద్ర రెడ్డి, రోజ్ మాండ్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదు రసీదులు అందించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు : రెవెన్యూ -172, వాటర్ రిసోర్స్ -2, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ -7, పోలీస్ శాఖ -6, సర్వే అండ్ ల్యాండ్స్ -11, ఎక్సైజ్ శాఖ -2, పంచాయతీ రాజ్ -13, సివిల్ సప్లై - 6, ఎస్సి కార్పోరేషన్ -3, డిసిహెచ్ఎస్ -2, ఏపిఎస్ ఆర్టిసి -1, సర్ప్ -2, రూరల్ డెవలప్మెంట్ -2, నేషనల్ హైవేస్ -3, పొల్యూషన్ కంట్రోల్ -1, ఏపిఎస్పిడిసిఎల్ -2, జిఎస్డబ్ల్యుఎస్ -1, హౌసింగ్ -3, సాంఘిక సంక్షేమ శాఖ -7, ఎన్టిఆర్ వైద్య సేవ -1, గిరిజన సంక్షేమ శాఖ -1, విద్య శాఖ -7, బిసి కార్పోరేషన్ -1, ఐసిడిఎస్ -2, దేవాదాయ శాఖ -1, ఇండస్ట్రీస్ -3, మత్స్య శాఖ -1, ఆర్%డ%బి -1, కాలేజీ -1 వెరసి మొత్తం 265 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరూ పిజిఆర్ఎస్ అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

పి4 పోస్టర్‌ను విడుదల చేసిన కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : సోమవారం తిరుపతి కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాల్ నందు జీరో పావర్టీ పి4 పోస్టర్ ను జిల్లా కలెక్టర్ డాఎస్ వెంకటేశ్వర్, డిఆర్ఓ నరసింహులుతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్రాభివృద్ధి లక్ష్యంగా స్వర్ణాంధ్ర -2024 లో భాగంగా పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు పీ4 విధానం అమలు చేయడం జరిగింది అని అన్నారు. పి4 ప్రభుత్వం, దాతలు, ప్రజల భాగస్వామ్యంతో ప్రతి ఇంటిఅభివృది, ప్రతి గ్రామానికి ప్రగతి కల్పనకు సమాజంలో ఉన్న 20% అత్యంత నిరుపేదల అభ్యున్నతికి టాప్ 10% తెలుగు ప్రవాసులను, అధిక సంపన్న వ్యక్తుల సహకారంతో పేదరికం లేని సమాజాన్ని సాధించుటకు పి4 విధానము రూపొందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పరివర్తన కొరకు ప్రజలను భాగస్వామ్యము కావాలని ఆహ్వానిస్తూ ప్రజల సూచనలను వెబ్ సైట్ (https://swarnandhra.ap.gov.in/p4) క్రింద కనబరిచిన క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా వారి అభిప్రాయములను తెలపవచ్చని అన్నారు. మీ సలహాలను ప్రశంసిస్తు ప్రశంశా పత్రమును ఆన్ లైన్ ద్వారా అందించబడుతుందని తెలుపుతూ గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది. ప్రజలు తమ విలువైన అభిప్రాయాలను మార్చి 9వ తేది నుండి 25వ తేదీ లోగా లింక్ (https://swarnandhra.ap.gov.in/p4) ద్వారా క్యూఆర్ కోడ్ స్కానింగ్ చేసి తెలుపవచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో సిపీఓ ప్రేమచంద్ర, డిఎల్డిఓ జి.వి నారాయణరెడ్డి, డిపిఓ సుశీల దేవి, డిఆర్డిఎ పిడి శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

తలకోనలో ఏఐటియుసి జిల్లా నిర్మాణ క్లాసులను

విజయవంతం చేయండి

విశాలాంధ్ర - తిరుపతి: ఏఐటియుసి జిల్లా నిర్మాణ క్లాసులు ఈనెల 15.16 తేదీలలో రెండు రోజులపాటు తలకోనలో నిర్వహిస్తున్నట్లు ఏ ఐ టి యు సి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి కే రాధాకృష్ణ లు తెలియజేశారుఏఐటియుసి తిరుపతి నగర ఆఫీస్ బేరర్స్ సమావేశం ఏఐటియుసి జిల్లా కార్యాలయంలో జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్ చంద్రశేఖర్ రెడ్డి కె రాధాకృష్ణ లు హాజరైనట్లు నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఏఐటియుసి పోరాటాలకు పదును పెడుతుందని కార్మిక వర్గాన్ని కదిలించి కార్మిక వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు ప్రణాళిక రూపొందిస్తుందని అలాగే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు వాటి అమలు పై పోరాటాలకు ఏఐటియుసి సన్నద్ధమవుతుందని అందులో భాగంగా అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైనప్పటి నుండి అనేక సమావేశాలు నిర్వహించి కార్మిక వర్గాన్ని కదిలించి కార్మిక వర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని అందులో భాగంగా గతంలో 42 రోజులపాటు సమ్మె చేసి పోరాటం సాగించిన అంగన్వాడీ కార్మికుల హామీల అమలుకునేడు చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అలాగే మూడు వేల రూపాయల జీతంతో అతి తక్కువ మెనూ ఛార్జీలతో పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం. కనీస వేతనం పదివేల రూపాయలు మెనూ ఛార్జి కనీసం 30 రూపాయలు ఉండాలని ఈఎస్ఐ- పిఎఫ్ సౌకర్యం కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని యూనిఫామ్ ఇవ్వాలని గుర్తింపు కార్డులు హెల్త్ కార్డులు మంజూరు చేయాలనిఈ నెల 19వ తేదీన చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని. అందులో మధ్యాహ్న భోజన కార్మికుల పెద్ద ఎత్తున కదలి వెళ్లాలని..మునిసిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చలో అసెంబ్లీ కార్యక్రమానికి ఈ నెల 11వ తేదీన అనగా రేపు ఏఐటీయూసీ పిలుపునివ్వడం జరిగిందని అలాగే అనేక రంగాల కార్మిక సమస్యల పరిష్కారం కోసం కనీస వేతనాల అమలు కోసం ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యాల కోసం ఆప్కాస్ రద్దుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలకు ఏఐటియుసి సన్నద్ధమవుతుందని అలాగే స్థానికంగా తిరుపతి జిల్లాలో కార్మిక వర్గం పడుతున్న కష్టాలను ఏఐటీయూసీ నిశితంగా పరిశీలన చేసి రానున్న కాలంలో జిల్లా కార్మిక వర్గాన్ని కదిలించేందుకు ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని ఇప్పటికే అనేక రంగాల అనేక రకాల కార్మిక వర్గ సమస్యల పరిష్కారంలో ఏఐటియుసి నిర్వహించినపాత్రను జరిగిన పోరాటాలను సమీక్షించుకుని రానున్న కాలంలో చేపట్టాల్సిన పోరాటాలకు తలకోనలో నిర్వహించే రాజకీయ శిక్షణ తరగతుల సందర్భంగా ప్రణాళిక రూపొందించడం జరుగుతుంది అని వారు అన్నారుఈ రెండు రోజులపాటు తలకోనలో నిర్వహించే క్లాసులకు ఏఐట యూసీలో అధ్యక్ష కార్యదర్శులుగా పని చేస్తూ చురుకైన పాత్ర నిర్వహిస్తున్న వారిని గుర్తించడం జరిగిందని వారికి రెండు రోజులపాటు ఏ ఐ టి యు సి రాష్ట్ర నాయకత్వం పోరాట మేలుకవు లు నేర్పిస్తుందని ప్రభుత్వ విధానాలను వివరిస్తుందని కార్మిక వర్గాన్ని ఎలా కదిలించాలి ఎలా పోరాడాలి అన్న అంశాలు ఈ రెండు రోజుల రాజకీయ శిక్షణలో ఇవ్వడం జరుగుతుంది అని ఏఐటియుసి నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కేవై రాజా ఎన్ డి రవిలు తెలియజేశారుఇంకా ఈ సమావేశంలో గోవింద స్వామి మహేంద్ర శ్రీనివాసులు ఏపీ బాల రైల్వే బాల వెంకటేష్ సురేష్ ప్రమీల ఎల్ కె నాయుడు శెట్టిపల్లి రవి పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ సూపరింటెండెంట్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలి

ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి నదియా డిమాండ్

విశాలాంధ్ర -తిరుపతి: తిరుపతి ఎక్సైజ్ సూపరిండెంట్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి బి నదియా డిమాండ్ చేశారు సోమవారం తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు గారికి సాయి నగర్ పంచాయతీలో నడుపుతున్న బ్రాందీ షాపును తక్షణమే ఎత్తివేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బి నదియా మాట్లాడుతూ తిరుపతి రూరల్ మండలం సాయినగర్ పంచాయతీలో ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్న బ్రాందీ షాపులు నడుపుతూ పై అధికారులకు ఎక్సైజ్ సూపర్డెంట్ తప్పుడు సమాచారం అందిస్తూ ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు ఫ్రెండ్లీ వైన్ షాప్ వలన రోజుకు 1000 మంది పైగా బ్యాంకుకు వచ్చే మహిళలకు ఆటంకంగా ఉంటుందని అక్కడే పీజీ చదువుతున్న అమ్మాయిలకు రక్షణ లేకుండా పోతుందని బ్రాందీ షాప్ కు ఇరువైపులా ఉన్న హాస్పటల్ పేషెంట్లకు ఇబ్బందిగా ఉన్న బ్రాందీ షాప్ తీసి వేయాలని గత వారం రోజులుగా ఉద్యమాలు చేస్తున్న ఎక్సైజ్ అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు అందుకోసమే ఎక్సైజ్ సూపరిండెంట్ తక్షణమే సస్పెండ్ చేయాలని కోరుతూ కలెక్టర్ గారికి వినతి పత్రాన్ని కూడా వారు సమర్పించారు ప్రభుత్వానికి మద్యం ద్వారానే ఆదాయం రావాలంటే మద్యం షాపు ఎక్కడ పెట్టుకున్నా తాగే వాళ్ళు వెళ్లి తాగుతారని కాపురాలు చేస్తున్న ఇళ్ల మధ్యలో బ్రాందీ షాప్ పెట్టడం ఏంటని ఆమె తీవ్రంగా మండిపడ్డారు ప్రజలు పెద్ద ఎత్తున తిరుగుబాటు చేస్తే ప్రభుత్వం ప్రజలకు అనుకూలంగా ఉండేలా చర్యలు చేపట్టాలి తప్ప మొండిగా వ్యవహరించడం ఎక్సైజ్ అధికారులకు కానీ ప్రభుత్వానికి గాని మంచిది కాదని ఆమె హెచ్చరించారు తక్షణమే ఈ బ్రాందీ షాపులో మరో చోటు కీ తరలించక పోతే జరిగే పరిణామాలకు ఎక్సైజ్ అధికారులు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆమె హెచ్చరించారు ఈ వినతిపత్రం ఇచ్చిన వారిలో సి రత్నమ్మ , విజయ తదితరులు ఉన్నారు.

కుమారధార తీర్థ ముక్కోటికి విస్తృత ఏర్పాట్లు

కుమారధార తీర్థ ముక్కోటికి దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న యాత్రికులు అనుమతించబడరు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమలలో మార్చి 14న శుక్రవారం జరగనున్న కుమారధార తీర్థ ముక్కోటికి టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. శుక్రవారం ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే కుమారధార తీర్థానికి భక్తులను అనుమతిస్తారు.అధికబరువు, ఆస్తమా, గుండె సంబంధిత సమస్యలు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు, చిన్నపిల్లలు, వృద్ధుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని అటవీ మార్గంలో ఈ తీర్థానికి నడిచి వెళ్లడానికి అనుమతి లేదు. గోగర్భం నుండి పాపవినాశనం వరకు ఆర్టీసీ బస్సుల్లో మాత్రమే భక్తులను అనుమతిస్తారు. ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా ప్రయివేటు వాహనాలను అనుమతించరు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని భక్తులను కోరడమైనది. అత్యవసర పరిస్థితుల్లో భక్తులకు అందుబాటులో ఉండేందుకు వీలుగా అంబులెన్సులు, డాక్టర్లు, పారామెడికల్ సిబ్బందితోపాటు అవసరమైన మందులను అందుబాటులో ఉంచనున్నారు.

గిన్నీస్ వరల్డ్ రికార్డ్ నెలకొల్పిన సెన్సోడైన్

విశాలాంధ్ర - తిరుపతి: హాలియన్ (గతంలో గ్లాక్సోస్మిత్‌క్లైన్ కన్స్యూమర్ హెల్త్‌కేర్)కు చెందిన ప్రముఖ నోటి సంరక్షణ బ్రాండ్ (సెన్సోడైన్), 'ఆన్‌లైన్‌లో 24 గంటల్లో అత్యంత ఎక్కువ దంత పరీక్ష పరీక్షలను' విజయవంతంగా పూర్తి చేయడం ద్వారా గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను నెలకొల్పింది. ఈ సందర్భంగా కేటగిరి లీడ్ ఓవరాల్ హెల్త్ ఇండియా సబ్ కాంటినెంట్ కిష్లే సేథ్ మాట్లాడుతూ మహా కుంభ్ 2025లో రికార్డు నెలకొల్పగా, ఈ ప్రయత్నంలో 27,000 మందికి పైగా వ్యక్తులు దంత పరీక్షలు చేయించుకున్నారు. ఇది చురుకైన నోటి సంరక్షణ ప్రాముఖ్యత గురించి భారతీయులకు అవగాహన కల్పించడంలో ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది. తన నిబద్ధతను మరింత ముందుకు తోడ్కొని వెళ్లేందుకు సెన్సోడైన్ కొత్తగా విడుదల చేసిన ?20 ధరకు లభించే చిన్న టూత్‌పేస్ట్ ప్యాక్‌ను కూడా వితరణ చేసిందని తెలిపారు. ఇది సెన్సిటివిటీ రక్షణను మరింత సరసమైనదిగా, మరింత అందుబాటులోకి తీసుకువచ్చేలా తయారు చేశారు. ఈ రికార్డు సెన్సోడైన్ ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవ ప్రచారానికి నాంది పలికింది. ఒక దశాబ్ద కాలంగా, వినియోగదారులకు దంతాల సెన్సిటివిటీని ముందుగానే గుర్తించి పరిష్కరించుకునే సాధికారత కల్పిస్తూ, భారతదేశం వ్యాప్తంగా "చిల్ టెస్ట్"లను నిర్వహించింది. ఈ ప్రయత్నం లక్షలాది మంది తమ దంతాల పరిస్థితిని తెలుసుకునేందుకు, సకాలంలో సమస్యను పరిష్కరించుకుని, మళ్లీ తమకు ఇష్టమైన ఆహారాన్ని ఆస్వాదించేందుకు సహాయపడిందన్నారు. ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ అశోక్ ధోబ్లే మాట్లాడుతూ సెన్సోడైన్‌లో, ప్రజలు తమ నోటి ఆరోగ్యం వైపు మొదటి అడుగు వేయమని ప్రోత్సహించడమే మా లక్ష్యం అన్నారు. మహా కుంభ్-2025లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను నెలకొల్పడం కేవలం సంఖ్యలు మాత్రమే కాదు- ఇది వేలాది మంది వ్యక్తులను చేరుకోవడం, అవగాహన పెంచడం, నిత్యం మెరుగైన నోటి ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం అని తెలిపారు. ఈ రికార్డు సాధించేందుకు సహకరించిన వినియోగదారులకు కృతజ్ఞతలు తెలిపారు.